


# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



మంగళవారం 28-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 111 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888




పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్.







నిన్న పెద్ది సుదర్శన్ రెడ్డి కోసం రోహిణికి వచ్చిన కేటీఆర్ హరీష్‌రావు

తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో పెద్ది సుదర్శన్ రెడ్డి










# కోలుకో పెద్దన్న..

# తల్లడిల్లుతోంది తెలంగాణ!






పెద్ది కుటుంబాన్ని పరామర్శిస్తున్న సీతక్క , కేటీఆర్

## నీ రాక కోసం..నీ చూపు కోసం జనమంతా నిరీక్షణ





పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రాణాల కోసం పోరాడిన డా॥మమత,



పెద్ది కుటుంబాన్ని పరామర్శిస్తున్న హరీష్‌రావు , బీఆర్ఎస్ నాయకలు



పెద్ది కోలుకోవాలని పూజలు, యాగాలు

- నీకు గుండె పోటు అనగానే ఉలిక్కి పడింది తెలంగాణ.
- జనసంద్ర మైంది ఆసుపత్రి ఆవరణ.
- ప్రతి ఒక్కరి కంట కన్నీరు పెద్దన్న.. రా..అన్నా అని వేడుకున్నది.
- బిఆర్ఎస్ దళమంతా కదిలింది.
- వైద్యుల శ్రమ నెరవేరింది.. నీ శ్వాసకు ఊపిరందింది.



పెద్దన్న మీరు కోలుకోవాలని తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

- జనం వేడుకోలును ఆ దేవుడు మన్నించాడు.
- ప్రజా దీవెన నెరవేరింది.. పెద్దన్న కోలుకోవాలని వేడుకుంది.
- నీ రాక కోసం ఎదురు చూస్తున్నాం.
- నువ్వు చిరునవ్వు తో మా ఎదుట నిలవాలని కోరుకుంటున్నాం.






- ఆ వార్త తెలియగానే తెలంగాణ ఆనందం నిండింది.
- కోలుకో పెద్దన్న.. మా కోసం నువ్వు చిరంజీవివి కావాలి పెద్దన్న.

**హైదరాబాద్, నేటిధాత్రి:**

కోలుకో పెద్దన్నా...నీ కోసం బరువెక్కిన లక్షలాది గుండెలు నిన్నే కలవరిస్తున్నాయి పెద్దన్నా..నీ రాక కోసం కోసం కళ్లు కాయలు కాసేలా అభిమానులు ఎదురుచూస్తున్నారు పెద్దన్నా..తెలంగాణ మొత్తం తల్లడిల్లుతోంది పెద్దన్నా.. నీవు చేసిన పోరాటాలు,ఉద్యమాలు, ప్రజా సేవలు అందరం గుర్తు చేసుకుంటున్నాం పెద్దన్నా..వాటిని మళ్లీ నీతో పంచుకోవాలి పెద్దన్నా...మళ్లీ మళ్లీ నీ నోట కోట్లాది సార్లు జై తెలంగాణ అని వినాలని వుంది పెద్దన్నా..తెలంగాణ ప్రజలకు నీ సేవలు ఇంకా ఎంతో అందాలి పెద్దన్నా...నీ చేతుల మీద నీ ఉమ్మడి వరంగల్ జిల్లా, నీ నియోజకవర్గం ప్రగతితో కళకళలాడాలి పెద్దన్నా.. వెంటనే కోలుకోవాలి పెద్దన్నా...మళ్లీ మా కళ్ల నిండా చూసుకోవాలని ఆసుపత్రి బైట వందలాది మంది నీ తోటి సహచరులు, అభిమానులు ఎదురుచూస్తున్నారు పెద్దన్నా.. పార్టీ నాయకులంతా రాత్రింబవళ్లు నీ రాక కోసం పడిగాపులు కాస్తున్నారు పెద్దన్నా.. వాళ్లకోసమైనా నువ్వు రావాలి. మా అందరి కోసం నువ్వు నిండు నూరేళ్లు బతకాలి. చిరంజీవివై వర్ధిల్లాలి. అందుకోసం నీ ప్రేమాను రాగాలకోసం సమాజమంతా ఎదురుచూస్తోంది. ప్రతి ఊరిలో, ప్రతి గుడిలో పూజలు నీ కోసం పూజలు చేస్తున్నారు. ఇంత మంది గుండెల్లో గూడుకట్టుకొని వున్న నువ్వు యాడికి పోతావు పెద్దన్నా.. నీ కోసం దేవున్ని వేడుకుంటున్న అభిమానులు గుండె చప్పుడే నీ గుండెకు ఆయువు పోస్తుంది చూడు పెద్దన్నా...పార్టీ మొత్తం కదిలొచ్చి నీ ముందు నిలబడింది పెద్దన్నా... నీకోసం ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు, అటు మహబూబ్ నగర్ వరకు అభిమానులు పూజలు చేస్తున్నారు పెద్దన్నా...ప్రతి కంట ఒలికే కన్నీరు రా.. పెద్దన్నా..అని వేడుకుంటోంది పెద్దన్నా...పార్టీ అదినాయకుడు కేసిఆర్‌తోపాటు, అగ్ర నాయకులు కేటీఆర్, హరీష్‌రావులు నీ పిలుపు కోసం ఎదురుచూస్తున్నారు. పార్టీ మొత్తం కదిలి వచ్చింది. ఇంత మంది శ్వాస నీకు ఊపిరి పోయకుండా వుంటుందా? పెద్దన్నా..లక్షలాది మంది ప్రజల ఆశీస్సులు నీకు కొండంత వున్నాయి పెద్దన్నా..వారి దీవెనలు వృధా కావు పెద్దన్నా...ఉక్కులాంటి మా పెద్దన్న గుండెకు ఏం కాదు పెద్దన్నా... ఎక్కడో లయ తప్పిన నీ గుండె జనం గుండె చప్పుడును వదులుకొని ఎలా వెళ్తుంది పెద్దన్నా...నీ లో వున్న నీ గుండె నీది కాదు పెద్దన్నా..లక్షలాది మంది ప్రజల గుండె నీలో వుందన్నా పెద్దన్నా...నీ ఒక్క గుండెతో ఇన్ని గుండెలు తోడైనంక, నీ గుండె ఎందుకు ఆగిపోతుందని పెద్దన్నా.. నిన్ను కలవరిస్తున్న కోట్లాది మంది హృదయాల గోష నీ గుండెను తాకాయి పెద్దన్నా..అందుకే నీ గుండె జై తెలంగాణ అని కొట్టుకోవడం మళ్లీ మొదలు పెట్టింది. ప్రజల దీవెన నీ నిండు ఆయవు నింపుతుంది...నిన్న చిరంజీవిని చేస్తుంది. మా గెండెలన్నీ నువ్వు మమ్మల్ని వచ్చి పలకరించాలని ఎదురుచూస్తున్నాయి పెద్దన్నా... నీ చిరునవ్వు మళ్లీ మా ముందు కదలాడాలని కోట్లాది మంది గుండెలు కోరుకుంటున్నాయి పెద్దన్నా...కోలుకో పెద్దన్నా..చిరంజీవివి కావాలి పెద్దన్నా!! ఒక మంచి మనిషికి కాలం కాటేయాలన్న కుదరదు పెద్దన్నా..మా నుంచి నిన్ను దూరం చేయడం కాలానికే మంచిది కాదు పెద్దన్నా...తెలంగాణ వున్నంత కాలం గుర్తుండే పేరు నీది పెద్దన్నా..ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమానికి ఊపిరైన నీ ఊపిరి అప్పుడే గాలిలో కలవనివ్వము పెద్దన్నా...చిరంజీవివై నిండు నూరేళు ఆయువు నీకు తెలంగాణే నింపుతుందన్నా... ఏ నాయకుడికి దక్కని గొప్ప గౌరవం నీకు దక్కిందన్నా..నువ్వంటే ఎంత ప్రేమో కూడా తెలంగాణకు తెలిసిందన్నా.. పెద్దన్న....రాజకీయాల్లో నీలాంటి విలువలున్న నాయకుడు తెలంగాణకు కావాలన్నా పెద్దన్నా..అందుకే పార్టీ మొత్తం కదిలింది పెద్దన్నా...కళు తెరిచి చూడు పెద్దన్నా...మా మాటలు విను పెద్దన్నా...నీ కోసం ప్రజలు ఆకలి కూడా మర్చిపోయారు పెద్దన్నా.. నిన్నటి నుంచి ఆహారం కూడా చాల మంది ముట్టడం లేదన్నా పెద్దన్న..ఒక్కసారి ఉలిక్కి పడిన తెలంగాణను ఊరడించేందుకు తొందరగా కోలుకో పెద్దన్నా...నేనున్నాని మాకు మాట ఇవ్వు పెద్దన్నా...మా కోసం వస్తానని దేవుడితో యుద్ధం చేసైనా రా..పెద్దన్నా... తెలంగాణ ప్రజలే నాకు ప్రాణమని ప్రాణాలతో కొట్లాడి గెలిచి రా .. పెద్దన్నా...నా ప్రజలను దూరం చేయడం అన్యాయమని ఊపిరి నిలుపుకో పెద్దన్నా...నీ ఊపిరి గర్జన తెలంగాణ అంతా వినిపించేలా చూపించన్నా పెద్దన్నా.. లే పెద్దన్నా... రా.. పెద్దన్నా..మా నమ్మకమే నీకు దీర్ఘాయువు పెద్దన్నా...మా విశ్వాసమే నీకు ఆయువు పెద్దన్నా...రా..మా కోసం కదలి రా...తెలంగాణ కోసం గుండెను జయించి, ఊపిరితో సింహ గర్జన చేసుకుంటూ జై తెలంగాణ అని నినదించుకుంటూ రా...పెద్దన్న....

ఇట్లు
నీ ఆత్మీయ తమ్ముడు.
కట్టా రాఘవేంద్రరావు.













22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 28-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 111 రూ॥ 6.00





# చరిత్ర సృష్టించిన విద్యార్థుల నిరసన




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- విద్యావస్థలో నాణ్యత లేకపోతే అభివృద్ధి సాధ్యంకాదు
- అధికారంలో వున్నవారు అసలైన లక్ష్యాలను మరువకూడదు
- సంయమనంతో వ్యవహరించి సమస్యను పరిష్కరించిన కేంద్రం
- మంత్రికి బాసటగా నిలిచినా, తర్వాత సరిదిద్దుకున్న ప్రభుత్వం
- సరైన నిర్ణయంతో మరింత నష్టాన్ని నివారించిన కేంద్రం
- సుదీర్ఘ కాలం నిరసనలు దేశాభివృద్ధికి గొడ్డలిపెట్టు
- సమ్మిళిత నిరసనలతోనే చక్కటి ఫలితాలు

హైదరాబాద్, నేటిధాత్రి:
భారతదేశాన్ని 'విశ్వగురువు'గా మార్చాలనే సంకల్పానికి, దేశ ప్రగతికి అత్యంత కీలకమైన పు నాది విద్యా వ్యవస్థ. అయితే, ఇటీవలి కాలంలో దేశాన్ని కుదిపేసిన 'నీట్-యుజి' పరీక్షల అక్రమాలు మరియు పేపర్ లీకేజీల ఉదంతం కేవలం ఒక విద్యాసంబంధిత లోపం మాత్రమే కాదు;అది దేశ రాజకీయ, సామాజిక, పరిపాలనా వ్యవస్థలను ఆత్మరక్షణలో పడేసిన ఒక పెను తుఫాను. జూలై 25, 2026న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన రాజీనామా, ఐదు వారాల పాటు సాగిన 'జెన్-జీ' యువత సుదీర్ఘ పోరాటానికి లభించిన తాత్కాలిక విజయంగా చరిత్రలో నిలిచిపోతుంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వఅద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, సూపర్ పవర్‌గా ఎదుగుతున్న భారతదేశంలో.. దేశ భవిష్యత్తు అయిన యువత రోడ్లపైకి వచ్చి చేసిన ఐదు వారాల సుదీర్ఘ పోరాటం, పాలకుల వ్యూహాలను మరియు పరిపాలనా శైలిని పున్ణసమీక్షించుకునేలా చేసింది. కదం తొక్కిన యువత శక్తిని చూసి ప్రభుత్వం నష్టనివారణ చర్యల కు దిగింది. ప్రధాని మోదీ స్వయంగా అర్ధరాత్రి సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేయడం, ఆపై విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించడం వంటి పరిణామాలు యువత ఆందోళనకు ప్రభుత్వం తలగ్గక తప్పలేదన్న సత్యాన్ని వెల్లడించాయి. ఆందోళనకారుల ప్రధాన డిమాండ్ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడంతో ఆందోళనలు సద్దుమణిగాయి.

## జవాబుదారీతనాన్ని ప్రశ్నించిన సీజేపీ

దేశవ్యాప్తంగా 2.2 మిలియన్ల మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసిన జాతీయ స్థా యి నీట్-యూజీ పరీక్షా అక్రమాలు, పేపర్ లీకేజీలు నేరుగా కేంద్ర విద్యాశాఖ పరిధిలోకి వస్తాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) కి ధర్మేంద్ర ప్రధాన్ సుప్రీం హెడ్ కావడం విద్యార్థులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేయడానికి ప్రధాన కారణం. ఈ పరీక్షల లీకేజీల కారణంగా దేశంలో సుమారు 20 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకు న్నారు. ఇంత పెద్ద విషాదం జరిగినా విద్యా మంత్రిత్వ శాఖ త్వరితగతిన బాధ్యత తీసుకోకపోవడాన్ని సీజేపీ ప్రశ్నించింది. రాజకీయాల్లోఎంతటి అంకితభావం గల నాయకుడైనా, ఒకసారి అధికార కుర్చీలో కూర్చున్న తర్వాత వ్యవస్థాగత బ్యూరోక్రసీ (అధికార యంత్రాంగం), పార్టీ ప్రతిష్టను కాపాడే క్రమంలో విద్యార్థుల వాస్తవ సమస్యల పట్ల ఉదాసీనంగా మారే అవకాశం ఉందని ఈ పరిణామం రుజువు చేసింది. అందుకే విద్యార్థి లోకం నేడు కేవలం "నాయకుల గత చరిత్రను" నమ్మకుండా, వర్తమానంలో వారి జ వాబుదారీతనాన్ని మాత్రమే ప్రశ్నిస్తోంది.

## ధర్మేంద్ర ప్రదాన్ ప్రస్థానం

ఈ మొత్తం వివాదంలో అత్యంత ఆసక్తికరమైన మరియు విశ్లేషించదగ్గ అంశం ధర్మేంద్ర ప్రధాన్ రాజకీయ ప్రస్థానం. ఈ సందర్భంగా ప్రింట్ మీడియా ఎక్కువగా విశ్లేషించిన అంశం కూడా ఇదే! సరిగ్గా మూడు దశాబ్దాల క్రితం, 1997లో ఒడిశాలో ప్లస్-2 పరీక్షల పేపర్ లీక్ అయినప్పుడు, ఏబీవీపీ విద్యార్థి నాయకుడిగా ఇదే ధర్మేంద్ర ప్రధాన్ 1,500 మంది విద్యార్థులతో కలిసిభువనేశ్వర్ సచివాలయం ముందు రక్తం చిందేలా పోరాడారు. ఆనాడు పోలీసుల లాఠీదెబ్బలకు ఆయన ఎముకలు విరిగాయి. కాలచక్రం గిర్రున తిరిగి మూడు దశాబ్దాల తర్వాత అదే వ్యక్తి దేశవిద్యామంత్రిగా, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును శాసించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) అధిపతిగా వున్న ఆయన వ్యవస్థాగత వైఫల్యంపై భిన్నంగా స్పందించారు. ప్రారంభంలో లీ కేజీలను అంగీకరించడానికి నిరాకరించడం మరియు సమస్య తీవ్రతను తగ్గించి చూపడం ఆ యన చేసిన మొదటి తప్పిదం. నిరసన తెల్పుతున్న విద్యార్థులను, యువతను "ఉగ్రవాద గ్రూపుల బి-టీమ్" అని విమర్శించడం రెండో తప్పు. ఒకప్పుడు బారికేడ్ల అవతల నిలబడి హక్కుల కోసం పోరాడిన నాయకుడు, బారికేడ్ల ఇవతలకు వచ్చి అధికారం చేపట్టాక క్షేత్రస్థాయి వేదన కంటే ప్రభుత్వ ప్రతిష్టను కాపాడుకో వడానికే ప్రాధాన్యత ఇస్తారనే చేదు నిజాన్ని ఈ పరిణామం రుజువు చేసింది. అధికార పగ్గాలు చేతికి వచ్చాక, క్షేత్రస్థాయి విద్యార్థుల వేదన కంటే ప్రభుత్వ ప్రతిష్టను కాపాడుకోవడానికే ప్రాధాన్యత ఇస్తారనే విమర్శను ఇది నిజం చేసింది.

## నిరసన చరిత్రలో కొత్త అధ్యాయం

సాంప్రదాయ రాజకీయ పార్టీల జెండాలు, ఎజెండాలు లేకుండా 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజే పీ), అభిజీత్ దిప్కే వంటి యువ నాయకుల ఆధ్వర్యంలో నడిచిన ఈ ఉద్యమం భారత నిరసన చరిత్రలో ఒక కొత్త అధ్యాయం. వాట్సాప్ గ్రూపులు, ఇన్‌స్టాగ్రామ్ బ్రాడ్‌కాస్ట్ ఛానెల్స్ ద్వారా లక్షలాది మంది యువతను ఒకే తాటిపైకి తెచ్చారు. "చేంజ్.ఓఆర్జి" ద్వారా ఏకంగా 6 లక్షలకు పైగా ఆన్‌లైన్ సంతకాల సేకరణ ద్వారా డిజిటల్ ఒలిగార్కీని సఅష్టించి అంతర్జాతీయంగా దఅష్టిని ఆకర్షించారు. భౌతికంగా జంతర్ మంతర్ వద్ద పట్టుదలతో కూర్చున్నారు.ఈ పరీక్షల అనిశ్చితి, అక్రమాల కారణంగా దేశవ్యాప్తంగా సుమారు 20 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడంయువతలో లావా లాంటి ఆగ్రహాన్ని రగిల్చింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా 36 రోజుల పాటు వీరు చేసిన శాంతియుత మరియు పట్టుదల కలిగిన పోరాటం చివరకు ప్రభుత్వాన్ని మోకరిల్లేలా చేసింది.

## ధర్మేంద్ర ప్రదాన్‌కు ప్రభుత్వ మద్దతు

దేశవ్యాప్త విద్యార్థి ఆందోళనల ప్రారంభంలో బిజెపి ప్రభుత్వం ధర్మేంద్ర ప్రధాన్‌కు పూర్తి మద్దతుగా నిలవడానికి మరియు ఆయన రాజీనామా డిమాండ్‌ను తిరస్కరించడానికి బలమైన రాజకీయ, పరిపాలనాపరమైన కారణాలు ఉన్నాయి. నిరసనలు లేదా ప్రతిపక్షాల డిమాండ్లకు లంగి ఒక మంత్రి చేత రాజీనామా చేయిస్తే, అది ప్రభుత్వ బలహీనతగా మారుతుందని బిజెపి భావించింది. ఒకసారి లంగిపోతే భవిష్యత్తులో ప్రతి చిన్న సమస్యకూ ప్రతిపక్షాలు మంత్రుల రాజీనా మాలను డిమాండ్ చేస్తాయని, అందుకే ప్రారంభంలో ప్రధాన్ వెనుక ప్రభుత్వం బలంగా నిలబడింది.లీకేజీకి ఒక వ్యక్తిని మాత్రమే బాధ్యుడిని చేయడం కంటే, సమస్య మూలాల్లోకి వెళ్లాలని ప్రభుత్వం వాదించింది. సీబీఐ దర్యాప్తు మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లో అంతర్గత ప్రక్షాళనజరిగే వరకు మంత్రి మార్పు పరిపాలనాపరమైన అంతరాయాన్ని కలిగిస్తుందని భావించారు. అంతేకాదు ధర్మేంద్ర ప్రధాన్ బిజెపిలో అత్యంత విశ్వసనీయమైన మరియు బలమైన ఆర్గనైజర్‌గాగుర్తింపు పొందారు. జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ), మాతఅభాషలో విద్యాబోధన వంటి ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్కరణలను ఆయన విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారు. దీంతో ఆయనపై ఉన్న నమ్మకంతో ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోలేదు. అందుకే నిరసనలను అణచివేయడానికి, విద్యార్థులతో నేరుగా చర్చలు జరపడానికి ప్రధాన్‌కు ప్రభుత్వం సమయం ఇచ్చింది. ప్రభుత్వం ఎంతగా మద్దతుగా నిలిచినప్పటికీ, కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు తీవ్రమవ్వడం, సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష, మధ్యతరగతి ప్రజల్లో పెరిగిన ఆగ్రహం వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటోం దని బిజెపి గుర్తించింది. ప్రజాభిప్రాయాన్ని సేకరించిన అనంతరం, డ్యామేజ్ కంట్రోల్ (నష్టనివారణ) చర్యల్లో భాగంగా జూలై 25న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ఆమోదించి, ఆయన స్థానంలో ప్రహ్లాద్ జోషిని విద్యాశాఖ మంత్రిగా నియమించింది.

## నిఘా నివేదికలను తక్కువ అంచనా వేసిన ప్రభుత్వం

దేశంలో అత్యంత పటిష్టమైన ఇంటెలిజెన్స్ (నిఘా) వ్యవస్థ ఉన్నప్పటికీ, ఈ ఉద్యమం ఇంత పెద్ద ఎత్తున విస్తరిస్తుందని ముందే అంచనా వేయడంలో మోదీ ప్రభుత్వం విఫలమైంది. సాంప్రదాయ రాజకీయ శక్తుల కదలికలపై నిఘా ఉంచే భద్రతా విభాగాలు, వికేంద్రీకఅత పద్ధతిలో సోషల్ మీడియా ద్వారా సాగిన యువత సమీకరణకు సంబంధించి ప్రారంభంలో ఇంటెలిజెన్స్ నివేదికలను తక్కువగా అంచనా వేయడం మోదీ ప్రభుత్వ వ్యూహాత్మక లోపంగా ప్రింట్ మీడియా విశ్లేషిస్తోంది. నిరసనలు దీర్ఘకాలం సాగడం వల్ల, ఒక దశలో కొన్ని సమాజ వ్యతిరేక శక్తులు మరియు రాజకీయ ప్రేరేపిత గ్రూపులు విద్యార్థుల ముసుగులో ప్రవేశించాయి. బారికేడ్లను ధ్వంసంచేయడం, పోలీసులపై భౌతిక దాడులకు దిగడం, మరియు 'భారత మాత'కు, ప్రధానమంత్రికి వ్యతిరేకంగా తీవ్రమైన వ్యక్తిగత దూషణలు చేయడం వంటి సంఘటనలు జరిగాయి. రాబోయే కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దఅష్టిలో ఉంచుకుని, ఈ విద్యార్థుల ఆవేదనను వాడుకుని ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే పక్కా రాజకీయ కుట్ర కూడా దీని వెనుక ఉందనే వాదనను కొట్టి పారేయలేం. ప్రతిపక్షాల ఒత్తిడికి లంగకూడదనే పట్టుదల, అంతర్గత దర్యాప్తు సాకుతో కాలయాపన చేయడం వల్ల పరిస్థితి చేయి దాటిపోయింది. నిరసనల ముసుగులో కొన్ని సమాజ వ్యతిరేకశక్తులు ప్రవేశించి హింసకు పాల్పడటం, పోలీసులపై దాడులు చేయడం, దేశ సార్వభౌమత్వానికివ్యతిరేకంగా నినాదాలు చేసే వరకు ప్రభుత్వం దీనిని నియంత్రించలేక పోయింది. చివరకు, రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ నష్టం జరుగుతుందనే ముందస్తు అంచనాతో, జూలై 25న ప్రధాని మోదీ స్వయంగా నష్టనివారణ చర్యలకు దిగాల్సి వచ్చింది. ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించి, ఆ స్థానంలో ప్రహ్లాద్ జోషిని నియమించడం ద్వారా ప్రభుత్వం తాత్కాలికంగానైనా ప్రజాభిప్రాయానికి తలగ్గింది.

## పాలనా విధానంపై చర్చ

ఈ ఉదంతం దేశం ముందు రెండు కీలకమైన పరిపాలనా విధానాలను చర్చకు పెట్టింది. మొదటిది యూపీ తరహా కఠిన వైఖరి (యోగి మోడల్), కాగా రెండవది సమతుల్య వైఖరి. ఉత్తరప్రదేశ్‌లో పేపర్ లీకేజీలు లేదా అల్లర్లకు పాల్పడే వారిపై జాతీయ భద్రతా చట్టం (ఎన్ ఎస్ ఏ), ఆస్తుల జప్తు మరియు బుల్డోజర్ చర్యల వంటి కఠినమైన విధానాలను అమలు చేయడం ద్వారా తక్షణమే నేరాలను అదుపు చేయవచ్చని ఒక వర్గం వాదన. రెండవది సంయమన విధానం. దీన్నే నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరించింది. ఒక దేశాన్ని పాలించే కేంద్ర ప్రభుత్వం కేవలం బల ప్రయోగంపైనే ఆధారపడలేదు. విద్యార్థులు మరియు రైతుల నిజమైన సమస్యలను కేవలం పోలీసు బలగాలతో అణచివేస్తే అది దేశవ్యాప్త తిరుగుబాటుకు దారితీస్తుంది. అందుకే జూలై 25న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ఆమోదించడం, విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహా రం ప్రకటించడం మరియు నిరసనకారులపై కేసులు పెట్టబోమనే ప్రభుత్వ హామీ.. ప్రభుత్వం ప్రజాభిప్రా యాన్ని గౌరవిస్తుందనే సందేశాన్ని ఇచ్చింది.

## విద్యావ్యవస్థలో పారదర్శకత

ఆర్థికంగా దేశం ఎంత వేగంగా ఎదుగుతున్నప్పటికీ, దేశ భవిష్యత్తుకు వెన్నెముక లాంటి విద్యా మరియు పరీక్షా వ్యవస్థలు (ఎన్‌టీఏ వంటివి) పారదర్శకంగా లేకపోతే ఆ వఅద్ధి శూన్యమని ఈ నీట్ వివాదం నిరూపిం చింది. ఒక మంత్రి రాజీనామా లేదా రూ.1 కోటి పరిహారంతో సమస్య ముగిసిపోదు. భవిష్యత్తులో వీధి నిరసనల వల్ల దేశ ఆర్థిక వఅద్ధికి ఆటంకం కలగకూడదంటే, ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చట్టపరమైన, సాంకేతిక మరియు పారదర్శకమైన "ఫాస్ట్ ట్రాక్ గ్రీవెన్స్" వ్యవస్థలను నిర్మించాల్సి ఉంది. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్య జవాబుదారీతనం సాధ్యమవుతుంది. భారతదేశం ప్రస్తుతం దాదాపు అన్ని రంగాలలో అద్భుతమైన ఆర్థిక వఅద్ధిని సాధిస్తూ, అంతర్జాతీయ పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. ఇటువంటి తరుణంలో నిరంతర ఆందోళనలు దేశానికి మేలు చేస్తాయా అనే కోణంలో ప్రింట్ మీడియా రెండు వాదనలను విశ్లేషిస్తోంది. సుదీర్ఘ బంద్‌లు, రహదారుల దిగ్బంధనాల వల్ల రోజూ కోట్లాది రూపా యల ఉత్పాదకత నష్టం వాటిల్లుతుంది. దేశంలో అంతర్గత శాంతిభద్రతల సమస్యలు ఉన్నాయనే సంకేతం అంతర్జాతీయ పెట్టుబడిదారు లలో (ఎఫ్‌డీఐ) ఒకవిధమైన అభద్రతా భావాన్ని కలిగిస్తుంది. మరోవైపు, దేశ జిడిపి జీడీపీ ఎంత ఎదిగినా, దేశ భవిష్యత్తు అయిన యువతను తయారుచేసే 'నీట్' లాంటి జాతీయ పరీక్షలు లీకేజీలతో కుప్పకూలితే, అర్హులైన ప్రతిభావంతులకు అన్యాయం జరిగడమే కాకుండా, ఆ ఆర్థిక వఅద్ధికి అర్థం ఉండదని, దేశానికి నాణ్యమైన మానవ వనరులు లభించవనేది వీరి వాదన. ఒక మంత్రి రాజీనామాతో సమస్య పూర్తిగా పరిష్కారం కాదు. పరీక్షల నిర్వహణలో సమూల మార్పులు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పునర్నిర్మాణం, మరియు భవిష్యత్తులో మరే పరీక్షా లీక్ కాకుండా చట్టపరమైన హామీలు లభించే వరకు ఒత్తిడి కొనసాగించడం అవసరమని వీరు భావిస్తున్నారు. బలమైన ప్రతిపక్షం లేని సమయంలో, యువత మరి యు పౌర సమాజం నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉండాలి. లేదంటే పాలకులు ఉదాసీనంగా మారే ప్రమాదం ఉంది. ఒక దేశం సూపర్ పవర్‌గా ఎదగాలంటే ఆర్థిక వఅద్ధి ఎంత ముఖ్య మో, ఆ దేశంలోని వ్యవస్థలు (విద్యా, న్యాయ వ్యవస్థలు) అంతకంటే పటిష్టంగా ఉండాలి. అయితే, నిరసనలు ప్రజాస్వామ్యయుతంగా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా మరియు దేశ ప్రతిష్ట దెబ్బతినకుండా జరిగినంత కాలం అవి వ్యవస్థను మెరుగుపరు స్తాయి. కానీ, అవి హ ద్దులు దాటి దేశ ఆర్థిక పురోగతిని స్తంభింపజేసేలా మారితే మాత్రం అది ఖచ్చితంగా దేశ ప్ర యోజనాలకు నష్టం కలిగిస్తుంది.

## అభిజీత్ దిప్కే నైతిక నిష్ట

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే కేవలం రాజకీయ లాభం కోసం కాకుం డా, విద్యార్థుల సమస్యల కోసమే పోరాడారనడానికి ప్రధాన రుజువు వారి నిరసనల విరమణ. జూలై 25, 2026న ధర్మేంద్ర ప్రధాన్ విద్యామంత్రి పదవికి రాజీనామా చేయడం, బలవన్మరణాలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం మరియు నిరసనకారులపై కేసులు పెట్టబోమనే ప్రభుత్వ హామీ లభించిన వెంటనే వారు తమ 36 రోజుల సుదీర్ఘ జంతర్ మంతర్ ఆందోళనలను "గుడ్ ఫెయిత్" (మంచి ఉద్దేశంతో) విరమించుకున్నారు. ఇది వారి నైతికతకు ఒక నిదర్శనం. అభిజీత్ దిప్కే ఒకప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ సోషల్ మీడియా టీమ్‌లో పనిచేసినప్పటికీ, సీజేపీ ని ఒక సాంప్రదాయ రాజకీయ పార్టీగా కాకుండా యువత తమ గొంతుకను వినిపించే ఒక స్వతంత్ర వేదికగానే మలిచారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలో కేవలం మతపరమైన రాజకీయాలు కాకుండా విద్యార్థులు, యువత ఎదుర్కొనే నిజమైన సమస్యలపై పోరాడితే ఎంతటి పెద్ద ప్రభుత్వాలైనా లంగుతాయని నిరూపించామన్నారు. ప్రస్తుత తరం సోషల్ మీడియా మరియు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా నిరంతరంపాలకులను ప్రశ్నిస్తోంది. కాబట్టి, రేపు అభిజీత్ దిప్కే వంటి నాయకులు నైతిక విలువలు తప్పి నా, నేటి యువత వారిని కూడా అంతే బలంగా ప్రశ్నించే అవకాశం ఉంది. ప్రస్తుతానికి అభిజీత్ దిప్కే మరియు సీజేపీ నాయకులు నీట్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థుల పక్షాన నిలబడి విజయం సాధించడం ద్వారా తమ నైతికతను నిరూపించుకున్నారు. అయితే, రాజకీయాల్లో నాయ కుల నైతికత అనేది వర్తమానంలో వారు తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. అందుకే, భవిష్యత్తులో వీరు అధికార రాజకీయాల్లోకి వచ్చాక కూడా ఇదే విలువలను కాపాడుకుంటారా లేదా అనేది కాలమే నిర్ణయించాలి.

## వీధినిరసనలే పరిష్కారమా?

భారతదేశ రాజకీయ, సామాజిక చరిత్రను పరిశీలిస్తే.. ప్రభుత్వాలు త్వరగా స్పందించేలా చేయడంలో వీధి నిరసనలు అత్యంత ప్రభావవంతమైన సాధనంగా కనిపిస్తున్నప్పటికీ, నేటి ఆధునిక యుగంలో దానిని "ఏకైక మార్గం" అని చెప్పలేము. వేలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చినప్పుడు మీడియా మరియు అంతర్జాతీయ సమాజం దఅష్టి వెంటనే దానిపై పడుతుంది. ఇది ప్రభుత్వాలపై తక్షణ రాజకీయ ఒత్తిడిని పెంచుతుంది. ఇటీవల జరిగిన నీట్ లీకేజీ వివాదంలో విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయడం, లేదా గతంలో జరిగిన అనేక ఉద్యమాలలో ప్రభుత్వాలు వెనక్కి తగ్గడం వంటివి వీధి నిరసనల తీవ్రత వల్లే సాధ్యమయ్యాయి. కోర్టులు లేదా అధికారిక కమిటీల చుట్టూ తిరగడం వల్ల నిర్ణయాలు రావడానికి నెలలు లేదా ఏ ళ్లు పట్టవచ్చు. దీనివల్ల విద్యార్థుల విద్యా సంవత్సరం లేదా భవిష్యత్తు నష్టపోయే ప్రమాదం ఉంది. కాబట్టి తక్షణ పరిష్కారం కోసం యువత వీధి పోరాటాలనే నమ్ముకుంటారు. మరోవైపు, ప్రజాస్వామ్యం పరిణతి చెందుతున్న కొద్దీ డిజిటల్ మరియు చట్టపరమైన మార్గాలు కూడా అంతే వేగంగా పనిచేస్తున్నాయని ని రూపితమైంది. సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ పోస్టులతో ఒకేసారి నిరసన తెలపడం ద్వా రా ప్రభుత్వాలు గంటల వ్యవధిలోనే స్పందించిన సందర్భాలు ఉన్నాయి. భౌతిక నిరసనల కంటేకొన్నిసార్లు డిజిటల్ ట్రెండ్స్ పాలకులను త్వరగా ఆత్మరక్షణలో పడేస్తాయి. విద్యార్థుల భవిష్యత్తు కు సంబంధించిన అత్యంత కీలకమైన అంశాలపై కోర్టులు ప్రత్యేకంగా 'ఫాస్ట్-ట్రాక్' పద్ధతిలో లేదా సెలవు దినాల్లో కూడా విచారణ జరిపి తక్షణ స్టే ఉత్తర్వులు లేదా ఆదేశాలు జారీ చేసిన సందర్భాలు ఉన్నాయి. బలమైన విద్యార్థి సంఘాలు నేరుగా ప్రభుత్వ పెద్దలతో టేబుల్ టాక్ (చర్చ లు) జరపడం ద్వారా పౌరులకు ఇబ్బంది లేకుండా సమస్యలను పరిష్కరించుకోవచ్చు. వాస్తవానికి, వీధి నిరసనలు ప్రభుత్వాలను వేగంగా స్పందించేలా చేస్తాయనేది నిజం. కానీ అవి శాంతియుతంగా ఉన్నంత వరకే వాటికి ప్రజా మద్దతు, నైతిక బలం ఉంటాయి. నేటి కాలంలో కేవలం రోడ్లపైకి రావడమే కాకుండా.. డిజిటల్ ప్రచారం, చట్టపరమైన పోరాటం మరియు వీధి నిరసనలను సమర్థవంతంగా మిళితం చేసినప్పుడే దేశ అభివఅద్ధికి నష్టం కలగకుండా, ప్రభుత్వాల నుండి త్వరితగతిన పారదర్శకమైన పరిష్కారాలను సాధించవచ్చు.



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



మంగళవారం 28-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 111 రూ॥ 6.00



## పార్లమెంటులో ప్రతిష్ఠంభన..

### గందరగోళం మధ్య పేపర్ లీక్ బిల్లు


- మోదీ, అమిత్ షా క్షమాపణలకు విపక్షాల పట్టుదల..
- లోక్‌సభలో సవరణ బిల్లు ప్రవేశపెట్టిన జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో పార్లమెంట్ ఉభయసభల్లో సోమవారం తీవ్ర గందరగోళం నెలకొంది. విద్యార్థులపై

04 లో

## అయోధ్య విరాళాల చోరీ కేసు

### రెండు వారాల్లో నివేదిక సమర్పించాలి: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
అయోధ్య రామమందిర విరాళాల చోరీ ఆరోపణలకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ

04 లో

## శాంతియుత నిరసన రాజ్యాంగబద్ధ హక్కు

### –నిరసనలపై బలప్రయోగం సమర్థనీయం కాదు: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేవలం నిరసన వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసుల బలప్రయోగాన్ని సమర్థించలేమని పేర్కొంది.

04 లో



**నీట్ నిరసనలపై విచారణ**
నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై జూలై



## సింగరేణిని భ్రష్టు పట్టించింది కేసీఆరే

04 లో

### కాంగ్రెస్ పాలనలోనూ మారని పరిస్థితులు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు సంస్థ అయిన సింగరేణి ఆర్థికంగా వెనుకబడడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని




## ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో విఫలం

- విద్యారంగ సమస్యల పరిష్కారంలో అలసత్వం
- యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖ అప్పగించాలి
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు డిమాండ్

హైదరాబాద్, నేటిధాత్రి:
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆరోపించారు. విద్యాశాఖ పనితీరుపై

05 లో







# ఏం జేస్తరో చేయండి... మా పెద్దిని కాపాడండి

### యశోద ఆస్పత్రి వైద్యులను వేడుకున్న కేసీఆర్

### పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై 45 నిమిషాలపాటు ఆరా.. కుటుంబ సభ్యులకు భరోసా

- వైద్యులను వేడుకున్న కేసీఆర్
- 'మా పెద్దిని కాపాడండి' అంటూ భావోద్వేగం
- మరో 48 గంటలు అత్యంత కీలకం
- ఖర్చుకు వెనుకాడొద్దన్న కేసీఆర్
- కుటుంబ సభ్యులకు మనోధైర్యం
- అత్యున్నత వైద్యం అందిస్తున్నాం: వైద్యులు

హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి వెళ్లిన ఆయన, చికిత్స పొందుతున్న పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే ఎలాంటి చికిత్స అయినా అందించాలని, ఖర్చుకు వెనుకాడవద్దని సూచిస్తూ "ఏం జేస్తరో చేయండి... మా పెద్దిని కాపాడండి" అంటూ వైద్యులను చేతులు జోడించి వేడుకోవడం అక్కడి వారిని భావోద్వేగానికి గురిచేసింది.

**ఐసీయూలో చికిత్స తీరుపై సమీక్ష**


యశోద ఆస్పత్రిలోని ఐసీయూ వార్డుకు వెళ్లిన కేసీఆర్, సీనియర్ వైద్యులతో కలిసి పెద్ది సుదర్శన్ రెడ్డికి అందిస్తున్న చికిత్సను పరిశీలించారు. దాదాపు 45 నిమిషాలపాటు అక్కడే ఉండి చికిత్స విధానం, ఆరోగ్య పరిస్థితి, తీసుకుంటున్న వైద్య చర్యలపై క్షుణ్ణంగా ఆరా తీశారు. వైద్య బృందం అందిస్తున్న వివరాలను శ్రద్ధగా విన్నారు.

**మరో 48 గంటలు కీలకం**

ఈ సందర్భంగా వైద్యులు కేసీఆర్‌కు ఆరోగ్య పరిస్థితిని వివరించారు. ప్రపంచస్థాయి వైద్య సేవలు అందిస్తున్నామని, అవసరమైతే విదేశీ నిపుణుల సలహాలు కూడా తీసుకుంటున్నామని తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు, ఇతర అవయవాలు సక్రమంగా పనిచేస్తున్నప్పటికీ మెదడు పూర్తిస్థాయిలో స్పందించేందుకు మరికొంత సమయం అవసరమని పేర్కొన్నారు. పరిస్థితిపై స్పష్టమైన అంచనాకు మరో 48 గంటలు కీలకమని వైద్యులు వివరించారు.

**ఖర్చుకు వెనుకాడొద్దు**

పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని



వైద్యులకు కేసీఆర్ సూచించారు. చికిత్స ఖర్చు విషయంలో ఎలాంటి వెనుకంజ వేయవద్దని, పార్టీ తరఫున అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అత్యున్నత వైద్య సేవలు అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించినట్లు సమాచారం.

**కుటుంబ సభ్యులకు ధైర్యం**

వైద్యులతో సమావేశం అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య స్వప్న, కుమారుడు నిదర్శన్ రెడ్డి, కుమార్తె ధర్మిష్టతో పాటు కుటుంబ సభ్యులను కేసీఆర్ పరామర్శించారు. "దేవుడున్నాడు... డాక్టర్లున్నారు... అన్నీ మంచిగానే జరుగుతాయి. గుండె చెదరొద్దు... ధైర్యంగా ఉండండి" అంటూ వారికి మనోధైర్యాన్ని నింపారు. ప్రజల ఆశీర్వాదం, వైద్యుల కృషితో పెద్ది సుదర్శన్ రెడ్డి కోలుకుంటారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

**అత్యాధునిక వైద్య సేవలు**

అమెరికా సహా విదేశీ వైద్య నిపుణులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ చికిత్స కొనసాగిస్తున్నామని యశోద ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఎంఆర్ఐతో పాటు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ, సీనియర్ నిపుణుల బృందం సమీక్షల ఆధారంగా చికిత్స అందిస్తున్నామని వెల్లడించారు. ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడేందుకు తమ శక్తిమేరకు కృషి చేస్తున్నామని ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటి, మేనేజింగ్ డైరెక్టర్లు ఏఎస్ రావు, జేఎస్ రావు కేసీఆర్‌కు వివరించారు.

**పార్టీ ముఖ్యుల సమక్షంలో పరామర్శ**

కేసీఆర్ వెంట మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, రాజయ్య, వేముల ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, పద్మారావు గౌడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఆస్పత్రిలో కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

## ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు



- విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం
- అల్పాహార పథకాన్ని ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి
- 22 లక్షల మంది విద్యార్థులకు అల్పాహార పథకం..
- ఖమ్మంలో ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం, నేటిధాత్రి:
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఏ విద్యార్థి కూడా ఆకలితో తరగతి గదిలోకి వెళ్లకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లాలో సోమవారం ఈ పథకాన్ని ప్రారంభించిన ఆయన, విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

**ఆర్థిక ఇబ్బందులున్నా అమలు**

రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఖాళీ కడుపుతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాఠాలపై ఏకాగ్రత చూపలేరని, వారి అభ్యాస సామర్థ్యాన్ని పెంచేందుకే ఈ పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు.

**22 లక్షల మందికి ప్రతిరోజూ అల్పాహారం**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 22 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించడం దేశంలోనే అరుదైన కార్యక్రమమని భట్టి పేర్కొన్నారు. రాబోయే మూడు నెలల్లో ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని వెల్లడించారు.

**పాలు.. రాగి జావ మెనూలో**

విద్యార్థుల పోషకాహారాన్ని దృష్టిలో ఉంచుకుని వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావ అందించేలా మెనూను రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు ఈ పథకం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మానవ వనరులపై పెట్టుబడే అభివృద్ధి**

సహజ వనరుల మాదిరిగానే మానవ వనరులు కూడా రాష్ట్ర అభివృద్ధికి కీలకమని భట్టి అన్నారు. విద్య, ఆరోగ్య రంగాల్లో పెట్టుబడి పెడితేనే రాష్ట్రం, దేశం పురోగమిస్తాయని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన పాలన అని వ్యాఖ్యానించారు.

**అమలవుతున్న ఎన్నికల హామీలు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని భట్టి తెలిపారు. రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని,మహిళలకు ప్రతి ఏడాది రూ.20 వేల కోట్ల వడ్డీలేని



రుణాలు అందిస్తున్నామని చెప్పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు.

**సంక్షేమాన్ని ఉచితాలతో పోల్చొద్దు**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఉచితాలుగా అభివర్ణించడం సరికాదని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే లక్ష్యంతోనే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. అల్పాహార పథకం మధిర నియోజకవర్గానికే పరిమితం కాదని,రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశలవారీగా అమలు చేయనున్నట్లు తెలిపారు.

## హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

### పదేపదే కోర్టు ఉల్లంఘనలకు పాల్పడడంపై ఆగ్రహం

- ఇలాంటి వ్యక్తి అదే పోస్టులో కొనసాగడం సరికాదు
- లోతుకుంట భూముల వ్యవహారంపై హైకోర్టు విచారణ
- కోర్టులంటే గౌరవం ఉందంటూ క్షమాపణలు కోరిన రంగనాథ్




హైదరాబాద్, నేటిధాత్రి:
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

## హైడ్రా వ్యవహారంపై హైకోర్టు ఆగ్రహం

- రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- రాజ్యాంగాన్ని, కోర్టు ఆదేశాలను గౌరవించాలని అధికారులకు సూచన



హైదరాబాద్, నేటిధాత్రి:
హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను పదవి నుంచి తొలగించాలని తెలంగాణ హైకోర్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హైకోర్టు తాజా ఆదేశాలు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టులాంటివని వ్యాఖ్యానించారు.

**హైకోర్టు తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం**

04 లో

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

### హైడ్రా కూల్చివేతలపై గోసుల శ్రీనివాస్ యాదవ్ విమర్శలు

హైదరాబాద్, నేటిధాత్రి:
హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్‌ను పదవి నుంచి తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని



04 లో

తెలంగాణ బస్తీ జేఏసీ చైర్మన్ గోసుల

# కేటీఆర్ ను కలిసిన సిరిసిల్ల పద్మశాలి సంఘ నేతలు...



సిరిసిల్ల, నేటిధాత్రి:
హైదరాబాద్ లో ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి, కేటీఆర్ కు మార్కెండేయ చిత్ర పటాన్ని అందించి, సన్మానం చేసిన నేతలు.. పద్మశాలి సంఘ సమస్యలు, ఇతర సమస్యల్ని కేటీఆర్ కు వివరించిన పద్మశాలి సంఘ నేతలు కేటీఆర్ సానుకూలంగా స్పందించి, తమకు సహాయ సహకారం అందిస్తామని హామీనిచ్చినట్లు తెలిపిన పద్మశాలి సంఘ నేతలు.. కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన పద్మశాలి సంఘ నేతలు.. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్, మండల సత్యం, గాజుల బాలయ్య, గెంట్యాల శ్రీనివాస్,తదితరులు ఉన్నారు

# పట్టా ఉంది... ఇల్లు కట్టుకోనివ్వరా..?



- 53 మందికి పట్టాలు..
- హద్దుల వివాదంతో అడ్డంకులు
- ఇందిరమ్మ ఇల్లు మంజూరైనా.. నిర్మాణానికి బ్రేక్
- 2016 నుంచి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- ప్రభుత్వమే న్యాయం చేయాలి



'పట్టా ఉంది... ఇల్లు కట్టుకోనివ్వరా?' అంటూ కొనాపూర్‌లో బీడీ కార్మిక మహిళలు తమ గోడును వెళ్లబోసిన దృశ్యం.

కొడిమ్యాల, నేటిధాత్రి:
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొనాపూర్ గ్రామానికి చెందిన బీసీ బీడీ కార్మిక మహిళలు తమకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సంవత్సరాలుగా సమస్య పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### 53 మందికి పట్టాలు..

గత ప్రభుత్వ హయాంలో సర్వేయర్, అప్పటి ఎమ్మార్వో ఆధ్వర్యంలో బీసీ బీడీ కార్మికుల కాలనీ పేరుతో 53 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు అందజేశారని మహిళలు తెలిపారు. అయితే ఆర్థిక ఇబ్బందులు, తాగునీటి సౌకర్యం లేకపోవడం వంటి కారణాలతో అప్పట్లో ఇళ్లు నిర్మించుకోలేకపోయామని చెప్పారు.

### నిర్మాణానికి అడుగడుగునా అడ్డంకులు

అధికారులు చూపిన హద్దుల మేరకు ఇటీవల ఇళ్ల నిర్మాణానికి సిద్ధమవగా కొందరు వ్యక్తులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పనులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గతంలో నిర్మాణ సామగ్రిని ధ్వంసం చేసి, హద్దులను తొలగించిన ఘటనలు కూడా జరిగాయని వాపోయారు.

### ఇందిరమ్మ ఇల్లు మంజూరైనా... పనులు నిలిచిపోయాయి

ప్రస్తుతం ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో నిర్మాణ పనులు ప్రారంభించగా, స్థలంపై వివాదం ఉందంటూ పనులు నిలిపివేయాలని సూచించారని మహిళలు తెలిపారు. దీంతో ఇల్లు నిర్మించుకోవాలన్న తమ ఆశ నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### 2016 నుంచి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం

ఈ సమస్య పరిష్కారం కోసం 2016 నుంచి ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయాలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోయిందని మహిళలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

### "ఉండేందుకు చోటు లేదు... న్యాయం చేయండి"

"మాకు పొలం లేదు... ఉండడానికి స్థలం తప్ప మరో ఆస్తి లేదు. నా భర్త కూడా మరణించాడు. ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇంటిని మా పట్టా స్థలంలో నిర్మించుకునే అవకాశం కల్పించాలి" అని ఓ బీడీ కార్మిక మహిళ కన్నీటి పర్యంతమయ్యారు.

### ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి

పేద బీడీ కార్మిక కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, కేటాయించిన స్థలాల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించాలని బాధిత మహిళలు జిల్లా అధికారులను, ప్రజాప్రతినిధులను విజ్ఞప్తి చేశారు.

# అయోధ్య విరాళాల చోరీ కేసు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
అయోధ్య రామమందిర విరాళాల చోరీ ఆరోపణలకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కేసు దర్యాప్తు పారదర్శకంగా, సమగ్రంగా సాగేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)లో ఫోరెన్సిక్ ఆడిటర్‌ను తప్పనిసరిగా చేర్చాలని ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే దర్యాప్తు పురోగతిపై రెండు వారాల్లోగా స్థితిగతుల నివేదిక (స్టేటస్ రిపోర్ట్) సమర్పించాలని సిట్‌ను ఆదేశించింది.
ఈ కేసు దర్యాప్తు కోసం ఐజీ కిరణ్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెల్లడించింది. దర్యాప్తు వేగంగా, నిష్పాక్షికంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది.

### విరాళాల వివరాలు వెల్లడించాలన్న వినతి

విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది ఆలయానికి వచ్చిన విరాళాల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉండేలా అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని కోరారు. అయితే ప్రస్తుతం దర్యాప్తును పూర్తిచేయడంపైనే ప్రధాన దృష్టి సారిస్తున్నామని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ దశలో విరాళాల వివరాల వెల్లడిపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదు.

### నివేదిక తర్వాతే తదుపరి నిర్ణయం

సిట్ సమర్పించే నివేదికను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో ఈ కేసు దర్యాప్తు మరింత వేగవంతం కానుంది.

# శాంతియుత నిరసన రాజ్యాంగబద్ధ హక్కు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేవలం నిరసన వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసుల బలప్రయోగాన్ని సమర్థించలేమని పేర్కొంది.

### నీట్ నిరసనలపై విచారణ

నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై జూలై 20న నిర్వహించిన 'సంసద్ చలో' కార్యక్రమంలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

### ప్రజాస్వామ్య హక్కులకు రక్షణ

ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉందని ధర్మాసనం పేర్కొంది. నిరసనలను అణిచివేయడానికి బలప్రయోగాన్ని ఆశ్రయించడం సమంజసం కాదని స్పష్టం చేసింది.

### స్వతంత్ర విచారణ కోరిన పిటిషనర్లు

విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరిపించాలని పిటిషనర్లు కోరారు. ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిన వ్యాఖ్యలు

ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుత నిరసనలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు నిరసన హక్కు, పోలీసుల అధికారాల పరిమితులపై దేశవ్యాప్తంగా మరోసారి చర్చకు దారితీశాయి.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

## హైడ్రా కూల్చివేతలపై గోసుల శ్రీనివాస్ యాదవ్ విమర్శలు



హైదరాబాద్, నేటిధాత్రి:
హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్‌ను పదవి నుంచి తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని తెలంగాణ బస్తీ జేఏసీ చైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. ఈ తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని పేర్కొంటూ, హైడ్రా పేరుతో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన కూల్చివేతలు, అధికార దుర్వినియోగం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయని ఆరోపించారు. కమిషనర్‌పై నమోదైన 63 కోర్టు ధిక్కరణ కేసులే అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నాయని, న్యాయస్థానాల ఆదేశాలను గౌరవించని పాలన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. చట్టవిరుద్ధ కూల్చివేతలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పార్లమెంటులో ప్రతిష్టంభన..

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో పార్లమెంట్ ఉభయసభల్లో సోమవారం తీవ్ర గందరగోళం నెలకొంది. విద్యార్థులపై నమోదైన కేసులు ఎత్తివేయాలని, లాఠీచార్జి ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ విపక్ష సభ్యులు సభల్లో నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో లోక్‌సభ, రాజ్యసభలను వాయిదా వేశారు.

### గందరగోళం మధ్యే బిల్లు

సభలో ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం యాంటీ పేపర్ లీక్ (సవరణ) బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ బిల్లును సభ ముందుంచారు. బిల్లు ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్పీకర్ ఓం బిర్లా చర్చకు అనుమతి ఇచ్చారు. అయితే విపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించడంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

### కఠిన శిక్షలకు ప్రతిపాదనలు

పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ ఈ సవరణ బిల్లును తీసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్షను గరిష్ఠంగా పదేళ్లకు పెంచాలని ప్రతిపాదించారు. అలాగే గరిష్ఠంగా రూ.10 లక్షల జరిమానాను రూ.10 కోట్లకు పెంచేలా బిల్లులో నిబంధనలు చేర్చారు.

### ఫాస్ట్ ట్రాక్ కోర్టులు.. రెండు నెలల్లో దర్యాప్తు

ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి, పేపర్ లీక్ కేసులను వేగంగా విచారించాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్‌టీఎఫ్) ద్వారా దర్యాప్తు నిర్వహించి, రెండు నెలల్లో విచారణ పూర్తి, మూడు నెలల్లో తీర్పు ఇవ్వాలని బిల్లులో పేర్కొన్నారు. హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసేందుకు 30 రోజుల గడువు, అప్పీల్‌పై 90 రోజుల్లో తీర్పు ఇవ్వాలనే నిబంధనలను కూడా చేర్చారు.

### పరీక్షల సంస్కరణలపై దృష్టి

పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచేందుకు, సాంకేతిక భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలో నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)లో పలు పరిపాలనా మార్పులు చేపట్టడంతో పాటు పరీక్షల నిర్వహణ విధానంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించింది.

### విపక్షాల అభ్యంతరాలు

పేపర్ లీక్ బిల్లు సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని విపక్షాలు విమర్శించాయి. విద్యార్థులపై లాఠీచార్జి ఘటనపై కేంద్ర ప్రభుత్వం ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి. ఇటీవల విద్యార్థుల నిరసనల సందర్భంగా జరిగిన ఘటనలపై చర్చ జరపాలని పట్టుబట్టాయి.

### చర్చకు సమయం

బిల్లుపై సభ్యులు సూచనలు సమర్పించేందుకు మధ్యాహ్నం ఒంటిగంట వరకు అవకాశం కల్పించినట్లు స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. సమగ్ర చర్చ అనంతరమే బిల్లును ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

# హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

హైదరాబాద్, నేటిధాత్రి :
హైడ్రా కమిషనర్ రంగనాథ్పై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పదేపదే కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్న అధికారిని అదే పదవిలో కొనసాగించడం సమంజసం కాదని పేర్కొంటూ, ఆయనను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి (సీఎస్) ఆదేశాలు జారీ చేసింది.

### 63 ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం

రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు పెండింగ్‌లో ఉండడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఉన్నతాధికారిగా ఉంటూ పదేపదే కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఆమోదయోగ్యం కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన అదే బాధ్యతల్లో కొనసాగడం చట్ట పాలనకు విరుద్ధమని పేర్కొంది.

### లోతుకుంట భూముల వ్యవహారమే కారణం

మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంట భూముల విషయంలో హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను హైడ్రా ఉల్లంఘించిందంటూ శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ హైడ్రా సిబ్బంది ఫెన్సింగ్ తొలగించారని పిటిషనర్ ఆరోపించారు.

### రంగనాథ్‌కు కోర్టు ప్రశ్నలు

ఒకే అంశంలో పలుమార్లు కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఎందుకు జరిగిందని హైకోర్టు రంగనాథ్‌ను ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ పూర్తి వివరాలతో అఫిడవిట్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు.

### కోర్టుకు క్షమాపణలు

విచారణ సందర్భంగా రంగనాథ్ అఫిడవిట్ ద్వారా కోర్టుకు క్షమాపణలు తెలిపారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి గౌరవం, విశ్వాసం ఉన్నాయని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం ప్రవేశించలేదని, పిటిషనర్ చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని కోర్టుకు వివరించారు.

### అర్హత కలిగిన అధికారిని నియమించాలి

హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే చట్ట పాలన దెబ్బతింటుందని హైకోర్టు అభిప్రాయపడింది. సెక్రటరీ హోదాలో ఉన్న అధికారి కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం తీవ్రమైన విషయమని పేర్కొంది. అందువల్ల రంగనాథ్ స్థానంలో అర్హత కలిగిన అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# హైడ్రా వ్యవహారంపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, నేటిధాత్రి:
హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను పదవి నుంచి తొలగించాలని తెలంగాణ హైకోర్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హైకోర్టు తాజా ఆదేశాలు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టులాంటివని వ్యాఖ్యానించారు.

### హైకోర్టు తీర్పు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

హైడ్రా కమిషనర్‌పై నమోదైన 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లను ప్రస్తావిస్తూ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇన్ని కోర్టు ధిక్కరణలు ఎదుర్కొంటున్న అధికారిని అదే పదవిలో కొనసాగించడం వల్ల న్యాయ పాలన దెబ్బతింటుందని హైకోర్టు వ్యాఖ్యానించడం ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని పేర్కొన్నారు.

### 'పరిపాలించే నైతిక హక్కు కోల్పోయింది'

రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక అర్హత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని హైకోర్టు తీర్పుతో స్పష్టమైందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది పోలీసు సిబ్బంది ఉన్నప్పటికీ, కోర్టు ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచించడమే ప్రభుత్వ పనితీరుపై నమ్మకం కోల్పోయినట్లేనని అన్నారు.

### కూల్చివేతలే ప్రభుత్వ విధానమా?

ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో విధ్వంసకర చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. లగచర్ల, వెలుగుమట్ల, సున్నం చెరువు, బహదూర్‌గూడ, లోతుకుంట తదితర ప్రాంతాల్లో ప్రజల ఆస్తులపై కూల్చివేతలు నిర్వహించారని విమర్శించారు. ప్రజల భూములను రక్షించాల్సిన ప్రభుత్వం వాటిపైనే దాడి చేస్తోందని అన్నారు.

### భూ అక్రమాలపై ఆరోపణలు

హైడ్రా పేరుతో అధికార దుర్వినియోగం జరిగిందని, భూ భారతి పోర్టల్ ద్వారా వేల ఎకరాల భూముల హక్కులను నిబంధనలకు విరుద్ధంగా మార్చారని ఆరోపించారు. ఎమ్మార్వోలు, ఆర్డీవోల సంతకాలు లేకుండానే భూ వివరాలు బదిలీ చేశారని పేర్కొన్నారు.

### అధికారులకు రాజ్యాంగం పాటించాలని సూచన

తాను గతంలో ప్రభుత్వ అధికారిగా పనిచేసిన అనుభవంతోనే చెబుతున్నానని, అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజ్యాంగాన్ని, చట్టాలను, కోర్టు ఆదేశాలను అతిక్రమించవద్దని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా న్యాయబద్ధంగా విధులు నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు.

### హైడ్రాపై రాజకీయ దుమారం

హైడ్రా చర్యలు, కోర్టు వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చ మొదలైందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హైకోర్టు ఆదేశాలపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# ఘనంగా సిలివేరు రాజు జన్మదిన వేడుకలు





కాశిబుగ్గ, నేటిధాత్రి
వరంగల్ కాశిబుగ్గ 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్, యువ నాయకుడు సిలివేరు రాజు జన్మదిన వేడుకలు కాశిబుగ్గలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజుకు స్నేహితులు, మిత్రు లు,బంధువులు, శ్రేయోభిలాషులు పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజు ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో యువ నాయకులు గణిపాక సుధాకర్, తాళ్లపల్లి బాలు గౌడ్, ఏపీ శ్రీను,గుజ్జుల రాకేష్ రెడ్డి, రాజేష్, కన్నయ్య,శేషు,సామల సంతోష్, చిలువేరు రాజేష్,అభి,సాయి, నవీన్, గడ్డమీది వినయ్ కుమార్,ముఖేష్, రాజు, కిషోర్, సాయి, సంపత్ యాదవ్, అనద్,గణిపాక భాను,తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీ భద్రకాళి పరపతి సంఘం 23వ వార్షికోత్సవ వేడుకలు

## – సభ్యులకు డీటీసీపీ, రేరా ఆమోదిత ప్లాట్ల కేటాయింపు




వరంగల్, నేటిధాత్రి:
వరంగల్‌కు చెందిన శ్రీ భద్రకాళి పరపతి సంఘం 23వ వార్షికోత్సవాన్ని సంఘ అధ్యక్షుడు గుల్లపల్లి రాజ్‌కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘానికి చెందిన 140 మంది సభ్యులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. డ్రా విధానంలో ప్రతి సభ్యునికి 150 గజాల డీటీసీపీ, రేరా ఆమోదిత ప్లాట్లను కేటాయించారు. జనగామ జిల్లా యశ్వంతపూర్ గ్రామంలో కొనుగోలు చేసిన లేఅవుట్‌లో సభ్యులకు ప్లాట్లు కేటాయించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు గుల్లపల్లి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, 2003లో 50 మంది సభ్యులతో ప్రారంభమైన సంఘం ప్రస్తుతం 140 మంది సభ్యులతో బలోపేతమై, సభ్యులకు సొంత స్థలం అందించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఉపాధ్యక్షుడు గోరంట్ల మనోహర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ అనుమతులతో లేఅవుట్ రూపొందించి సభ్యులకు ప్లాట్లు అందించడం సంఘం సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి గోగికార్ కిరణ్‌కుమార్ సంఘం ఆదాయ–వ్యయ నివేదికను సభలో ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే సభ్యుల వాటాదనాన్ని రూ.500 నుంచి రూ.1,000కు పెంచే తీర్మానాన్ని కూడా సభ్యులందరూ ముక్తకంఠంతో ఆమోదించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులను నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యశ్వంతపూర్ గ్రామ సర్పంచ్ సంపత్ యాదవ్, వరంగల్ మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, ఓని స్వర్ణలత–భాస్కర్, ధూపం సంపత్, సముద్రాల పరమేశ్వర్ హాజరయ్యారు. అలాగే గౌరవ సలహాదారు గోనె జగదీశ్వర్, కోశాధికారి మండల శ్రీరాములు, ముఖ్య సలహాదారు కోయల్కార్ నందకిషోర్, గుత్తికొండ నవీన్, శివాజీ, గుర్రపు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి సిద్దోజు శ్రీనివాస్, దయ్యాల ప్రభాకర్, సహాయ కోశాధికారులు చల్ల రాజేందర్, గొల్లపల్లి సాంబశివుడు, ల్యాండ్ కమిటీ సభ్యులు వంగరి రవి, పోతున్న లక్ష్మీనర్సయ్య, బందారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సిలువేరు థామస్, ముల్కా సురేష్, బందారి రాజేశ్వరరావు, సిందం చంద్రశేఖర్, రామ యాదగిరి, ఆడపు సదానందం, పున్నంతో పాటు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణిని భ్రష్టు పట్టించింది కేసీఆరే

## కాంగ్రెస్ పాలనలోనూ మారని పరిస్థితులు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు సంస్థ అయిన సింగరేణి ఆర్థికంగా వెనుకబడడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని తీవ్రంగా దెబ్బతీసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పరిస్థితుల్లో ఆశించిన మార్పు కనిపించడం లేదని విమర్శించారు.

### వేలం పాటలకు దూరంగా..

2014లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బొగ్గు గనులను పారదర్శక వేలం ద్వారా కేటాయించే విధానం అమల్లోకి వచ్చినప్పటికీ, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం చేసిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. దీంతో కొత్త బొగ్గు బ్లాకులు దక్కక సింగరేణి ఆదాయ వనరులు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.

### నైని కోల్ బ్లాక్‌ను నిర్లక్ష్యం చేశారు

2015లో ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినా, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం దానిని అభివృద్ధి చేయడంలో చొరవ చూపలేదన్నారు. ప్రస్తుతం ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అవసరమైన అనుమతులు ఇప్పించామని తెలిపారు.

### మూడు బ్లాకులు దక్కితే వేల ఉద్యోగాలు

తాడిచర్ల–2తో పాటు మరో రెండు బొగ్గు బ్లాకులు సింగరేణికి దక్కితే సుమారు 6,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయని, 830 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, దాదాపు రూ.1.95 లక్షల కోట్ల టర్నోవర్ సాధ్యమవుతుందని కిషన్ రెడ్డి వెల్లడించారు.

### జెన్‌కో పోటీపై అభ్యంతరం

మణుగూరు బొగ్గు బ్లాక్ వేలంలో సింగరేణికి పోటీగా తెలంగాణ జెన్‌కో బిడ్ వేయడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జెన్‌కోను టెండర్ నుంచి తప్పించి ఆ బ్లాక్ సింగరేణికి దక్కేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై సీఎంకు లేఖ రాస్తానని తెలిపారు.

### యాంటీ–పేపర్ లీక్ చట్టం కఠినం

పబ్లిక్ పరీక్షల చట్టంపై మాట్లాడుతూ, 2024లోనే ముందస్తు జాగ్రత్తగా కేంద్ర ప్రభుత్వం యాంటీ––పేపర్ లీక్ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భవిష్యత్తులో ప్రశ్నపత్రాల లీకేజీలకు పాల్పడే వారు భయపడేలా అత్యంత కఠిన నిబంధనలతో ఈ చట్టాన్ని రూపొందించామని చెప్పారు. ఈ చట్టానికి కాంగ్రెస్ మద్దతు ఇవ్వకుండా వ్యతిరేకించడం విచారకరమన్నారు.

### విద్యార్థుల్లో ధైర్యం నింపాలి

పరీక్షల ఫలితాల అనంతరం నిరాశతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన కిషన్ రెడ్డి, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించే బాధ్యత సమాజంపై ఉందన్నారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఘటనపై ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు.

# కాల్వ పనులు ప్రారంభించిన అధికారులు


## గ్రీన్ ఫీల్డ్ హైవేతో రైతులకు ఇబ్బందులు
- పైపులు ఏర్పాటు చేయకపోవడంతో పొలాలకు నీరు అందని పరిస్థితి
- అధికారులు స్పందించి న్యాయం చేయాలని రైతుల విజ్ఞప్తి

**పరకాల, నేటిధాత్రి:** మండలంలోని మల్లక్కపేట గ్రామం మీదుగా నిర్మాణం జరుగుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యపై నేటిధాత్రి ప్రచురించిన "గ్రీన్‌ఫీల్డ్ హైవే తో రైతులకు ఇబ్బందులు.. పైపులైన్ ఏర్పాటు చేయకపోవడంతో పొలాలకు నీరు అందని పరిస్థితి" అనే కథనానికి అధికారులు స్పందించారు.గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్లో భాగంగా అవసరమైన పైపులైన్ ఏర్పాటు చేయకపోవడంతో గ్రామంలోని సుమారు 70 ఎకరాల సాగుభూములకు నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.హైవే నిర్మాణం వల్ల తమ పంటలకు నీటి సమస్య ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందారు.ఈ



సమస్యపై రైతుల గోడును నేటిధాత్రి గత వారం కథనం ద్వారా వెలుగులోకి తీసుకువచ్చింది.నేటిధాత్రి కథనానికి స్పందించిన గ్రీన్‌ఫీల్డ్ హైవే అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిశీలించారు.అనంతరం హైవే కింద అవసరమైన పైపుల ఏర్పాటుతో పాటు నీరు సక్రమంగా ప్రవహించేందుకు కాల్వ నిర్మాణ పనులను ప్రారంభించారు.చెరువు నుంచి వచ్చే వరద నీరు,వర్షపు నీరు ఎలాంటి ఆటంకాలు లేకుండా పొలాలకు చేరేలా అధికారులు చర్యలు చేపట్టారు.దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ హైవే నిర్మాణం వల్ల మా పంటలకు నీరు అందకుండా పోతుందని భయపడ్డాం.నేటిధాత్రి మా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి పరిష్కారం చూపారని తెలిపారు.ప్రజా సమస్యలను గుర్తించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న నేటిధాత్రి యాజమాన్యానికి మల్లక్కపేట గ్రామ రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు సహకారం అందిస్తూ ముందుకు సాగుతామని అధికారులు తెలిపారు.

# గురుపూర్ణిమా మహోత్సన భక్తులకు ఆహ్వానము.



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలంలోని శ్రీ కేతకి సంగన బసవ వీరేశ్వర ఆశ్రమము నందు శ్రీ వీరేశ్వర శివచార్య మహాస్వామి వారి సంస్థాన న మఠం – ధనశ్రీ గురుబ్రహ్మ గురుర్విష్ణు. గురుదేవో మహేశ్వర గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువేనమ తేది. 29-07-2026 బధవారం రోజున స్వస్తశ్రీ పరాభవ నమ సం॥ర నీజ అషాడ శుద్ధపౌర్ణిమి రోజున ఉ॥7.30 రుద్రభిశకం 8.30 హోమము 10.30 ని॥ గురు పాద పూజా మహోత్సవము సందర్భమున శ్రీ ష.బ్ర 108 వీరేశ్వర శివచార్య మహాస్వామి హీరెమఠ్ దనసిరి శ్రీ కేతకి సంగన బసవ వీరేశ్వర ఆశ్రమము కుప్పనగర్ వద్ద కార్యక్రమం జరుగును తదాపరి 12.30 ని॥ నుండి ప్రవచాన కార్యక్రమలకు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులు అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ధనశ్రీ గురుబ్రహ్మ ఆశీర్వాదం తీసుకోవాలన్నారు,

# ఈ నెల27 నుండి 29వరకు రైతు వేదికల్లో విత్తన మేళా

▶▶జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు

**భూపాలపల్లి, నేటిధాత్రి:** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి 29 వ తేదీ వరకు జిల్లాలోని 12 రైతు వేదికల్లో విత్తన మేళా.కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం ఈ విత్తన మేళా యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.తక్కువ నీరు – – ఎక్కువ లాభం ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని సూచించారు.రైతులు సాంప్రదాయ వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తే వర్షాభావ పరిస్థితుల్లోనూ నష్టపోకుండా ఆర్థికంగా లాభపడవచ్చని సూచించారు.

▶▶మేళాలో అందుబాటులో ఉండే నాణ్యమైన విత్తనాలు...

కంది, పెసర, మినుము, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలు

▶▶విత్తన మేళాలు నిర్వహించే రైతు వేదికలు....



భూపాలపల్లి -- పెద్దాపూర్
ఘన్‌పూర్ ఘన్‌పూర్
రేగొండ -- రేగొండ
కొత్తపల్లి గోరి -- సుల్తాన్‌పూర్
చిట్యాల -- చిట్యాల
మొగుళ్ళపల్లి -- మొగుళ్ళపల్లి
టేకుమట్ల -- టేకుమట్ల
మల్హర్‌రావు -- తాడిచర్ల
కాటారం -- కాటారం
మహదేవ్‌పూర్ -- బొమ్మాపూర్
మహాముత్తారం -- బోర్లగూడెం
పలిమెల -- గ్రామ పంచాయతీ కార్యాలయం

వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయదలచిన రైతులు తమ సమీప రైతు వేదికలను సందర్శించి, అక్కడ అందుబాటులో ఉండే వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సరైన విత్తనాలను పొందాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో ఈ అవకాశాన్ని రైతులందరూ 27 29 తేదీలలో సమీప రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళాలకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిదులను ఆహ్వానించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు

# నిరుద్యోగులకు మద్దతుగానిలిచిన ఇండియా కూటమి

▶▶లోక్ సభ ప్రతిపక్ష నేతబిరాహుల్ గాంధీ ............ దేశ ప్రజానీకం ప్రశంసలు

**మొగులపల్లి, నేటిధాత్రి:** నిరుద్యోగ సమస్యలు, నీట్ పేపర్ లీకేజీలు, అవకతవకలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమానికి ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో చివరకు కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని నేతలు అన్నారు.నీట్ అక్రమాలపై విద్యార్థులు, యువత చేసిన పోరాట ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని ఇండియా కూటమి నేతలు పేర్కొన్నారు. ఇది విద్యార్థి శక్తికి దక్కిన విజయమని, ఉద్యమానికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

▶▶రాహుల్ గాంధీ...దేశ ప్రజానీకంప్రశంసలు.... ఈ సందర్భంగా లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "నిరుద్యోగుల గొంతుకగా నిలిచిన ఇండియా కూటమి పోరాటం ఫలించింది. యువత భవిష్యత్తు కోసం జరిగిన ఈ ఉద్యమం దేశ ప్రజానీకానికి ఒక స్ఫూర్తి" అని ప్రశంసించారు. నిరుద్యోగుల పక్షాన నిలబడిన ప్రతి కార్యకర్తకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేశ ప్రజానీకం కూడా రాహుల్ గాంధీ నాయకత్వాన్ని, ఇండియా కూటమి చొరవను ప్రశంసిస్తోంది.భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతరాజ రమేష్ మాట్లాడుతూ, ఇండియా కూటమి ఒత్తిడి కారణంగానే కేంద్రం నిరుద్యోగుల కీలక డిమాండ్లను అంగీకరించిందన్నారు.ఆ డిమాండ్ల ప్రకారం ఉద్యోగాల కోసం పోరాడుతూ మరణించిన నిరుద్యోగుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం అందించడానికి, అలాగే నిరుద్యోగులపై ఉన్న అన్ని కేసులను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని తెలిపారు."ఇది నిరుద్యోగుల విజయం. యువత భవిష్యత్తు కోసం ఇండియా కూటమి ఎల్లప్పుడూ పోరాడుతుంది. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి, పారదర్శక నియామకాలు చేపట్టే వరకు మా పోరాటం ఆగదు" అని క్యాతరాజ రమేష్ స్పష్టం చేశారు.రాహుల్ గాంధీ విద్యార్థులను ఉద్దేశించి "విద్యార్థులకు సెల్యూట్. మీరే మా దేశభక్తి" అంటూ వారి త్యాగాన్ని, పోరాట పటిమను కొనియాడారని క్యాథరాజు రమేష్ తెలిపారు.విద్య, ఉపాధి రంగాల్లో సంస్కరణలు వచ్చే వరకు ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు కొనసాగిస్తామని ఇరువురు నేతలు హెచ్చరించారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లింపులో విఫలం

హైదరాబాద్, నేటిధాత్రి:
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆరోపించారు. విద్యాశాఖ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ యువ ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి విద్యాశాఖ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్‌నే అసలు సమస్య

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని పక్కదారి పట్టించేందుకే 21 ఏళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసే అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెరపైకి తీసుకొచ్చారని రాంచందర్‌రావు విమర్శించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా కొత్త చర్చలకు తెరలేపడం సరికాదన్నారు.

### విద్యాశాఖ వైఫల్యంపై విమర్శలు

విద్యాశాఖతో పాటు హోంశాఖ, న్యాయశాఖలను కూడా సీఎం సమర్థంగా నిర్వహించలేకపోతున్నారని ఆరోపించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాలు, మహిళలకు స్కూటీల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

### రాజీనామా చేయాలని డిమాండ్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

### 21 ఏళ్ల ప్రతిపాదనపై అభ్యంతరం

ఎమ్మెల్యేలు, ఎంపీల ఎన్నికల్లో పోటీ వయస్సును 21 ఏళ్లకు తగ్గించాలన్న సీఎం వ్యాఖ్యలను రాంచందర్‌రావు తప్పుబట్టారు. ఎన్నికల వయోపరిమితిపై నిర్ణయం తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానిదేనని పేర్కొన్నారు. యువతను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలని సూచించారు.

# హమాలి అండ్ రైస్ మిల్ వర్కర్ కు ఉపాధి భద్రత కూడిన సమగ్ర చట్టం కై పోరాడుదాం.





**కల్వకుర్తి, నేటిధాత్రి:** జూలై 28 న నాగర్ కర్నూలు జిల్లా లో కల్వకుర్తి లోని జరిగే ధర్నాను జయప్రదం చేయాలని శ్రీ బాలాజీ ఆగ్రో రైస్ మిల్ తాండ్ర రైస్ మిల్ ఆపరేటర్స్ అమాలి కార్మికులు ప్రచారంలో తెలంగాణ ప్రగతిశీల హమాలి హ్యాండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ ఆంజనేయులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అనేక రంగాలలో పనిచేస్తున్న హమాలి రైస్ మిల్లు కార్మికులు మూడు లక్షల పైగా ఉన్నారు.హమాలి నడవాయుగంటి పేర్లతో పిలుస్తారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హమాలి అండ్ రైస్ మిల్ వర్క్ కార్మికులకు బావి భద్రత కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అలాగే కార్మికులకు వృధా పెన్షన్ ఇవ్వాలని ప్రమాదంలో చనిపోయిన శాశ్వత అంగవైకల్యం గురైన కార్మికునికి 10 లక్షల నష్టపరిహారం అలాగే సాధారణ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలి మహిళా కార్మికులకు ఆస్పత్రి సెలవుతో కూడిన సౌకర్యం కల్పించారు కల్వకుర్తి రైస్ మిల్ అండ్ కావాలి వర్కర్ యూనియన్ అధ్యక్షులుసాయిబాబు,మల్లేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం పెన్షన్ ఇవ్వాలి




**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు భూపాలపల్లి ప్రెస్ క్లబ్ నందు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ పట్టణ అధ్యక్షులు యాళ్ల సురేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ పైడిపల్లి రమేష్, రాష్ట్ర నాయకులు పున్నం రవి, కత్తి సంపత్, రాష్ట్ర మహిళా కార్యదర్శి బందెల ప్రసన్న, హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమ సంఘాలతో సంప్రదింపులు పూర్తి అయిన నేపథ్యంలో కాలయాపన చేయకుండా కాలపరిమితి విధించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా హామీలను అమలు చేయాలని వెంటనే కార్యాచరణ ప్రారంభించాలి అలాగే కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రతి ఒక్క ఉద్యమ కారునికి 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి అని అన్నారు ఝార్ఖండ్ రాష్టం ఇస్తున్న విధంగా నెలకు 25000 రూపాయల పెన్షన్, విద్య రంగంలో రిజర్వేషన్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉచిత వైద్యం, బస్సు, రైళ్లలో ఉచిత ప్రయాణం, సౌకర్యం కల్పించాలి తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం దిశగా సెప్టెంబర్ 17 లోపు గుర్తింపు కార్డులు జారీ చేసి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలి వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ నస్పూర్ మండల కమిటీ నియామకం





**నస్పూర్, నేటిధాత్రి:** అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల నూతన కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు.రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ఆదేశాల మేరకు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగంటి శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా మునిగంటి సత్యనారాయణ చారి,ప్రధాన కార్యదర్శిగా ఎర్రోజు సాయిరాం నియమితులయ్యారు.
అలాగే ఉపాధ్యక్షులుగా ఉప్పుల సత్యనారాయణ,రంగు శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జంబోజు శ్రీనివాస్,గౌరవ సలహాదారుగా రామోజీ రాజమౌళి, సలహాదారుగా కొత్తూరు రాజమౌళి,కార్యవర్గ సభ్యునిగా నౌండ్ల కృష్ణలను నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నరసింహ చారి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తేలుకుంట్ల రాజా చారితో పాటు సంఘ నాయకులు,విశ్వకర్మ సోదరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ నియమ నిబంధనలకు అనుగుణంగా సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, విశ్వకర్మ సమాజ హక్కుల పరిరక్షణతో పాటు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రతి సభ్యుడు బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ ఐక్యంగా పనిచేసి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

# కీ.శే.చిట్యాల శ్రీనివాస్ గారి 9వ వర్ధంతి సందర్బంగా.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం.




**బెల్లంపల్లి, నేటిధాత్రి:** ఆదివారం రోజున బెల్లంపల్లి కాంట చౌరస్తా ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతగా నిర్వహించడం జరిగింది.బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా ఈరోజు బెల్లంపల్లి




పట్టణంలో ఎందరో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 396వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈరోజు కీ శే చిట్యాల శ్రీనివాస్ గారి 9వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు చిట్యాల శోభ, చిట్యాల రమ్య, చిట్యాల సాయి కృష్ణ సహకారంతోఅన్నదాన కార్యక్రమము యాచకులకు,నిరుపేదలకు,దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 396వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారుఈ కార్యక్రమం లో దాతల కుటుంబ సభ్యులు మిత్రలు కోట మోహన్,బొడ రాజ్ కుమార్, మడుగుల రమేష్, ఆయిల్ల విజయ్ కుమార్, గజ్జెల్లి ముకేశ్, కలెగుర సంతోష్ కుమార్ అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య, గన్నేవరం తిరుమల చారి,చెందుపట్ల లింగమూర్తి, ఎండి యుసుఫ్,భరత్ రుషి పాల్గొన్నారు.

# ఎల్ నీనో ఎఫెక్ట్: ఎండిపోతున్న ఏజెన్సీ రైతుల ఆశలు..

(ఉమ్మడి కొత్తగూడ లో తగ్గనున్న జొన్న సాగు!)




**గంగారం నేటిధాత్రి:**
ఏజెన్సీ మన్యంలో కాలం కలిసిరావడం లేదు. ఒకవైపు 'ఎల్ నీనో' ప్రభావంతో మారుతున్న వాతావరణం, మరోవైపు సమయానికి కురవని వర్షాలు
ఏజెన్సీ రైతును తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఉమ్మడి కొత్తగూడ ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యధికంగా సాగయ్యే ప్రధాన పంటల్లో మొక్కజొన్న (జొన్నలు) ఒకటి. కానీ, ఈసారి పరిస్థితులు తలకిందులయ్యాయి. వర్షాభావం.. యూరియా కొరత! సాధారణంగా ఈపాటికే పచ్చటి చేలతో కలకలలాడాల్సిన ఏజెన్సీ భూములు, నేడు వర్షాల్లేక వెలవెలబోతున్నాయి. సమయానికి వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు నాటేందుకు రైతులు సాహసించడం లేదు. దీనికితోడు ఎరువుల కొరత, ముఖ్యంగా యూరియా కష్టాలు రైతుల నడుం విరిచాయి.
పంట వేసినా సమయానికి యూరియా దొరుకుతుందో లేదోనన్న భయంతో చాలామంది అన్నదాతలు ఈసారి మొక్కజొన్న సాగుకు దూరంగా ఉండిపోతున్నారు. ఏజెన్సీలో తగ్గుతున్న సాగు విస్తీర్ణం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతీ ఏటా వేలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగవుతుంది.
ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఇది ప్రధాన ఆదాయ వనరు. కానీ ఎల్ నీనో ప్రభావంతో కరువు ఛాయలు అలముకోవడం,
సాగునీటి ఎద్దడి తలెత్తడంతో రైతులు ప్రత్యామ్నాయాల వైపు చూడక తప్పని పరిస్థితి ఏర్పడింది. విత్తనాలు, ఎరువుల కోసం సొసైటీల వద్ద గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి రావడం, తీరా చూస్తే సరిపడా స్టాక్ లేకపోవడం అన్నదాతలను మానసికంగా కుంగదీస్తోంది. వర్షాలు ముఖం చాటేశాయి.. దుక్కులు దున్ని సిద్ధంగా ఉన్నా విత్తనాలు వేసే ధైర్యం చేయడం లేదు. పోనీ కష్టపడి పంట వేసినా యూరియా దొరికే పరిస్థితి లేదు. అందుకే
ఈసారి మొక్కజొన్న సాగును తగ్గించుకోవాల్సి వస్తోంది.
ఏజెన్సీ ప్రాంత రైతుల ఆవేదన ఆదుకోవాలని విజ్ఞప్తి ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఏజెన్సీ ప్రాంత రైతులను ఆదుకోవాలని గిరిజన అన్నదాతలు కోరుతున్నారు. కొరత లేకుండా యూరియా పంపిణీ చేయాలని, వర్షాభావ పరిస్థితులను తట్టుకునేలా ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ను విజయవంతంగా నిర్వహించు కుందాం



**కొత్తగూడ, నేటిధాత్రి:** ఆగస్టు 9 న జరుగు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ను కొత్తగూడ మండలం లోని ప్రతి గూడెం లో ఆకుపచ్చని ఆదివాసీ తుడుందెబ్బ జెండాను ఎగురవేసి ఆదివాసీ హక్కుల అమలే లక్షంగా ఉద్యమ స్ఫూర్తిని చాటి చెప్పాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ పిలుపునిస్తుంది, సోమవారం రోజు చిడం రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో మండల అధ్యక్షులు ఈక విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయంగా ఉండబడిన ఆదివాసీ జాతి తెగల సమూహం లను గుర్థిస్తూ ఐక్య రాజ్య సమితి 1982 లో ఆగస్టు 9 ని అంతర్జాతీయంగా ప్రత్యేక భాష, ఆచార కట్టు బాట్లు, సంస్కృతి, సంప్రదాయాల వ్యవహార శైలి, జీవన విధానం ను అనుసరించి ప్రపంచం వ్యాప్తంగా ఉండబడిన ఆదివాసుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం ఈ దినోత్సవం ను ప్రకటించడం జరిగిందని, అందుకే ఆదివాసీలు ఘనంగా ఈ కార్యక్రమం ను జరుపుకోవాలని మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడ లో నిర్వహించడం జరుగుతుందని ఈ దినోత్సవ కార్యక్రమం కు మండలం లోని ఆదివాసీ సంఘాల ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యగులు, మహిళలు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమం లో, జేయంధర్ వజ్జ, తాటి ప్రశాంత్, ప్రవీణ్ గొంది, శోభన్ లు పాల్గొన్నారు.

# మంచిర్యాల మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ రామగిరి బానేష్‌కు ఘన సత్కారం



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన రామగిరి బానేష్ ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలియజేస్తూ, పదవీకాలంలో రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధికి కృషి చేసి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోతపల్లి గ్రామ ఉప సర్పంచ్ భూపెల్లి మల్లన్న,తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బైరం ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటస్వామి పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో మార్కెట్ కమిటీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.నూతన చైర్మన్ రామగిరి బానేష్ నాయకత్వంలో మంచిర్యాల మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి సాధిస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# గుంతల రోడ్లు, వెలగని వీధి దీపాలతో ప్రజల తీవ్ర అవస్థలు

**తక్షణమే అభివృద్ధి, మరమ్మత్తు పనులు చేపట్టాలి: ఆంజనేయులు సాగర్...**


**అడిషనల్ కమిషనర్ గీతా రాధికకు 'ప్రజావాణి'లో వినతిపత్రం సమర్పణ...**

**అధికారులను ఆదేశించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ....**





**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** అంజయ్యనగర్ డివిజన్ పరిధిలోని గుల్షన్ నగర్, పీజేఆర్ నగర్ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర పౌర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అంజయ్యనగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ డిమాండ్ చేశారు. స్థానికంగా నెలకొన్న రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ లీకేజీలు, వీధి దీపాల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అడుగడుగునా గుంతలు.. నిత్య ప్రమాదాలు: గుల్షన్ నగర్, పీజేఆర్



నగర్ వీధుల్లో రోడ్లు దారుణంగా దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలేర్పడ్డాయి. వీటివల్ల ద్విచక్ర వాహనదారులు, బాటసారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్నపాటి వర్షం పడినా ఈ గుంతల్లో నీరు చేరి రహదారులు చెరువులను తలపిస్తున్నాయని local ప్రజలు వాపోతున్నారు. గుంతల కారణంగా నిత్యం వాహనాలు పాడవ్వడమే కాక, అత్యవసర సమయాల్లో అంబులెన్సులు, ఇతర వాహనాలు రాకపోకలు సాగించడం అత్యంత క్లిష్టంగా మారిందని ఆంజనేయులు సాగర్ తెలిపారు. పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు.. విజృంభిస్తున్న వ్యాధులు: దీనికితోడు ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైంది. లీకేజీల కారణంగా మురుగునీరు రోడ్లపైకి చేరుతుండటంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి చెంది, స్థానిక ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి తీవ్రమైన సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం నెలకొంది. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కటిక చీకటిలో వీధులు.. ప్రజలలో భయాందోళనలు మరోవైపు, రోడ్ల వెంట అమర్చిన స్ట్రీట్ లైట్లు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ఆయా ప్రాంతాలు కటిక చీకటిలో అల్లుకుపోతున్నాయి. లైట్లు వెలగకపోవడం వల్ల రాత్రి వేళల్లో విధుల నుంచి తిరిగివచ్చే మహిళలు, విద్యాసంస్థల నుంచి ఇంటికి వచ్చే విద్యార్థులు, వృద్ధులు తీవ్ర భయాందోళనల మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. చీకటిని ఆసరాగా చేసుకుని అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడిషనల్ కమిషనర్‌కు వినతిపత్రం: స్థానిక నివాసితుల విజ్ఞప్తిని స్వీకరించిన ఆంజనేయులు సాగర్, ఈరోజు నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో జిహెచ్ఎంసి (GHMC) అడిషనల్ కమిషనర్ గీతా రాధికను కలిసి సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. గుల్షన్ నగర్, పీజేఆర్ నగర్ లలో అత్యవసరంగా నూతన రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థకు పూర్తిస్థాయి మరమ్మతులు, పనిచేయని వీధి దీపాల స్థానంలో కొత్త స్ట్రీట్ లైట్ల ఏర్పాటు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరారు. స్పందించిన యంత్రాంగం: వినతిపత్రం స్వీకరించిన అడిషనల్ కమిషనర్ గీతా రాధిక సమస్యల తీవ్రతపై సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, శానిటేషన్ అధికారులను ఆదేశించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాల్గొన్న నాయకులు: ఈ వినతిపత్ర సమర్పణ కార్యక్రమంలో ఆంజనేయులు సాగర్‌తో పాటు స్థానిక నాయకులు రియాజ్ ఉద్దీన్, వలీయుద్దీన్, కమరుద్దీన్, సాదత్, ఆలీం భాయ్, ఆయూబ్ భాయ్, ఫరూక్ భాయ్, సలీం ఖాన్, నరసింహ, రోహిత్ మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నోట్స్ బుక్స్ పంపిణీ



**పరకాల, నేటిధాత్రి:** ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరకాల పట్టణంలోని దళితవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దళితవాడ న్యూ పాఠశాలలో విద్యార్థులకు నోట్స్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొచ్చు సజీవన్ నోట్స్ బుక్స్‌ను విరాళంగా అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యున్నతికి ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారానికి ముందుండి పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యక్షుడు దోమ్మటి విశ్వంత్, కమలాకర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి నూతన స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు



**చందుర్తి, నేటిధాత్రి:** చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి గ్రామ స్పోర్ట్స్ క్లబ్ సోమవారం రోజున ఏర్పాటు చేశారు. స్థానిక క్రీడాకారులు రాకేష్, వెంకటేష్, యాకూబ్ ఆధ్వర్యంలో గ్రామ క్రీడాకారులు అందర్నీ సమన్వయపరిచి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా ఓరగంటి వెంకటేష్ ఉపాధ్యక్షులుగా నక్క యాకూబ్ ప్రధాన కార్యదర్శిగా మేడిశెట్టి శ్రీహరి జాయింట్ సెక్రటరీగా గుగ్గిళ్ళ సాగర్ క్యాషియర్ గా గొల్లపల్లి రాంబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో గ్రామంలో యువకులు అందర్నీ ఆటలవైపు నడిపించి ప్రతి సందర్భంలో వివిధ క్రీడల టోర్నమెంట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హరిబాబు పులి నరేష్ లింగంపల్లి విజయ్ బాలవేణి మహేష్ ఒట్టేలా ప్రసాద్, బాల వేణి సందీప్, నక్క డిసి, ఎండీ అమన్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో ట్రాఫిక్ అస్తవ్యస్తం

**రోడ్డుపై పండ్లు కూరగాయలు అమ్ముతున్న చిరు వ్యాపారులు...**

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు...**

**ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ సెంటర్ ప్రాంతం రోజురోజుకు రద్దీకి కేంద్రంగా మారుతోంది. ఇక్కడ చిరు వ్యాపారులు రోడ్డుపైనే దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల సాధారణ ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి కాళేశ్వరం సిరువంచ పరకాల హనుమకొండ హైదరాబాద్ మంచిర్యాల పెద్దపల్లి



గోదావరిఖని మంథని చిట్యాల టేకుమట్ల మొగుళ్ళపల్లి జమ్మికుంట ములుగు వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నిత్యం తిరుగుతుంటాయి. పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, రోగులు ఈ సెంటర్‌ను ఆశ్రయించి ప్రయాణిస్తారు. కానీ గత కొంతకాలంగా రోడ్డు ఇరువైపులా చిరు వ్యాపారులు పళ్లు, కూరగాయలు, ఇతర వస్తువులు అమ్ముతుండటంతో రోడ్డు సగానికి పైగా ఆక్రమితమైంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పూట బస్సులు సెంటర్‌లోకి రావడానికే ఇబ్బంది పడుతున్నాయి. ట్రాఫిక్ జామ్ కారణంగా ప్రయాణికులు బస్సులు ఎక్కడానికి, దిగడానికి రోడ్డు మధ్యలోకి వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల ప్రయాణికులకు ప్రమాదాల భయం పెరిగింది. ఆర్టీసీ బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడి సమయం వృథా అవుతోంది. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలతో వచ్చేవారు రద్దీలో నలిగిపోతున్నారు. పాదచారుల ఇబ్బంది ఫుట్‌పాత్‌లు లేకపోవడంతో పాటు రోడ్డుపై ఉన్న స్థలం కూడా వ్యాపారానికి ఉపయోగించడంతో ప్రజలు వాహనాల మధ్యలో నడవాల్సి వస్తోంది. ట్రాఫిక్ సమస్య ఇరుకైన రోడ్డుపై ఆటోలు, ద్విచక్ర వాహనాలు, బస్సులు ఒకేసారి రావడంతో ప్రతిరోజు వాహనదారుల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకుంటున్నాయి. చిరు వ్యాపారుల జీవనోపాధి ముఖ్యమే. కానీ ప్రజా రవాణాకు, ప్రజల భద్రతకు ఆటంకం కలిగించే రీతిలో రోడ్డును ఆక్రమించడం సరికాదు. మున్సిపల్ అధికారులు ఇప్పటికే పలుమార్లు హెచ్చరించినా ఆచరణలో మార్పు కనిపించడం లేదు. అంబేద్కర్ సెంటర్ పరిధిలోని పండ్లు కూరగాయలు కంకులు రోడ్లపై అమ్ముకుంటున్న చిరు వ్యాపారులు ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు వ్యాపారుల కోసం సమీపంలో ప్రత్యామ్నాయ విక్రయ స్థలాన్ని గుర్తించి కేటాయించాలి. క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి రోడ్డు ఆక్రమణలు పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలి.

భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి, ప్రజా సౌకర్యానికి రహదారులు నిరాటంకంగా ఉండాలి. భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద నెలకొన్న

ఈ సమస్యను మున్సిపల్ యంత్రాంగం తక్షణం పరిష్కరిస్తే వేలాది మంది ప్రయాణికులకు ఉపశమనం లభిస్తుంది. భూపాలపల్లి పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు

# సినీ పరిశ్రమలో రాణిస్తున్న పృథ్వీ నాయక్.



**'హలో అమ్మాయి" సినిమా ఫోటోగ్రాఫర్ కు సన్మానం...**

**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో చిట్యాల మండలములోని అందుకుతండా గ్రామానికి చెందిన బానోతు పృథ్వీ నాయక్ కు సన్మానము చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చిట్యాల మండల ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ , ఓనపాకాల కుమార్ మాట్లాడుతూ 'హలో అమ్మాయి' సినిమాకు సినిమాటోగ్రాఫర్ గా తన ప్రతిభను చాటుతూ సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్నారు ప్రముఖ గేయరచయిత బానోతు రాజునాయక్ తనయుడైన పృథ్వీ నాయక్, తండ్రి వారసత్వాన్ని గౌరవిస్తూ, కెమెరా వెనుక తన సృజనాత్మక దృష్టితో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ఇటీవల 'హలో అమ్మాయి' సినిమా ఆడియో లాంచ్ అమెరికాలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు చేతుల మీదుగా అత్యంత వైభవంగా జరగడం ఈ చిత్ర బృందానికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చింది, చిట్యాల నేల ఎందరో కవులకు కళాకారులకు జన్మనిచ్చిన ప్రాంతం నుండి చాలా ప్రతిభావంతులు తెలుగు సినీ పరిశ్రమలో తమదైన ముద్ర వేసినట్లే... ఇప్పుడు సినిమాటోగ్రఫీ రంగంలో అదే స్థాయిలో ఎదుగుతూ, మన యువ ప్రతిభ బానోతు పృథ్వీ నాయక్. ఇలాంటి ఆణిముత్యాలను ప్రోత్సహించడం, వారి విజయాలను అభినందించడం మనందరి బాధ్యతనీ మరిన్ని విజయ శిఖరాలను అధిరోహించి తెలుగు సినిమా రంగంలో మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో జానపద గేయ రచయిత దాసారపు నరేష్‌కవి గాయకులు పుల్ల ప్రతాప్ ,గూడెపు రజినీకాంత్ , మాలోత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్సై నరేష్ కుమార్



**కొడిమ్యాల, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ఇటీవల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొడిమ్యాల ఎస్సై ఏ. నరేష్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలను ఇంటి బయట లేదా బహిరంగ ప్రదేశాల్లో పార్కింగ్ చేసి వదిలివెళ్లే సమయంలో, ముఖ్యంగా రాత్రి వేళల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వీలైనంత వరకు వాహనాలను ఇంటి ప్రాంగణంలో లేదా కాంపౌండ్ లోపల భద్రంగా ఉంచాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటికి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే భద్రత మరింత మెరుగుపడుతుందని, నేరాల నివారణతో పాటు దొంగతనాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడం కూడా సులభతరం అవుతుందని పేర్కొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ట్రైనింగ్ ఇన్చార్జిగా లింగాల భూపతి....



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల భూపతికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ట్రైనింగ్ ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా లింగాల భూపతి మాట్లాడుతూ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ. పార్టీ సిద్ధాంతాల నినాదాలను కార్యకర్తలకు సమర్థవంతంగా చేరవేసి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల అందరితో మమేకమై. జిల్లా క్యాడర్ బలోపేతం చేస్తూ. కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ బలమైన కేడర్ నిర్మాణానికి కృషి చేస్తానని. పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధిలో ముందు ఉందని అందుకు అనుగుణంగా. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి. మహిళలకు. వడ్డీ లేని రుణాలు పొదుపు సంఘాల భవన నిర్మాణాలకు. మహిళలు స్వశక్తి కీ. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీలో. భాగ్య సామ్యూలను చేస్తూ . ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ. 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తూ. 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ ఇస్తూ. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతూఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి. దేశంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతున్నారని. అలాగే దేశంలో. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ పీఎం అవుతారని. మళ్లీ రేవంత్ రెడ్డి సీఎం అవుతారని అందుకు కేడర్ మొత్తం ఏకతాటిపై తీసుకొచ్చి పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ మళ్లీ అధికారంలోకి రావడానికి నా వంతుగా. కష్టపడి పార్టీని బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పరకాల రైతు వేదికలో ఘనంగా విత్తన మేళ



**తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలి...**

**పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి....**

**పరకాల, నేటిధాత్రి:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పరకాల రైతు వేదికలో సోమవారం విత్తన మేళాను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి హాజరై రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు పంట నష్టాలను కూడా నివారించవచ్చని తెలిపారు. విత్తన మేళాలో వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. శరత్, కాటంరాజు, ఎండి రాజా, విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు. రైతులకు అందుబాటులో ఉన్న వివిధ రకాల నాణ్యమైన విత్తనాల గురించి అధికారులు, డీలర్లు వివరించి అవగాహన కల్పించారు. రైతులు తమ ప్రాంతానికి, వాతావరణానికి అనుకూలమైన పంటలు, విత్తనాలపై సమాచారం తెలుసుకొని మేళాను సద్వినియోగం చేసుకున్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై అవగాహన కల్పించడమే విత్తన మేళా ప్రధాన ఉద్దేశ్యమని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జూలై 27 నుంచి 29 వరకు రైతు వేదికలలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులందరూ సందర్శించి, నాణ్యమైన విత్తనాలను పొందడంతో పాటు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా



**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి....**

**శాయంపేట, నేటిధాత్రి:** యువత భవిష్యత్తును దృ ష్టిలో పెట్టుకుని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనా మా చేసిన నేపథ్యంలో బీజేపీ శాయంపేట మండల అధ్య క్షుడు నరహరిశెట్టి రామకృ ష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జన్నే మొగిలి మాట్లాడుతూ విద్యార్థులు, యువత భవి ష్యత్తు పట్ల బాధ్యతతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఒక కీలక నిర్ణయమని అన్నారు. దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో విద్యా వ్య వస్థ, పోటీ పరీక్ష లు ముడిపడి ఉన్నాయని, అలాంటి సమయంలో వి ద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రాజీ నామా నిర్ణయం తీసుకో వడం అభినం దనీయమ న్నారు. విద్యార్థుల సమ స్యలు, పరీక్షల నిర్వహణలో ఎదురైన ఇబ్బందులు, విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనలను దేశహితం కోరుతూ ఉద్యమం పక్కదారి పట్టకుండా పరిగణనలోకి తీసుకుని ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారని తెలి పారు. విద్యార్థుల భవి ష్యత్తు విషయంలో రాజకీ యాలకు అతీతంగా బాధ్య త వహించడం బీజేపీ ప్రభు త్వ నిబద్ధతకు నిదర్శ నమని జన్నే మొగిలి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయక త్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయ డానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని అన్నారు. యువతకు మెరుగైన విద్య, నైపుణ్యాలు, ఉపాధి అవ కాశాలు కల్పించడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ధర్మేంద్ర ప్రధాన్ తీసుకున్న నిర్ణయం బాధ్యతాయుతమైనదని, దేశ యువత ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం మరింత పటిష్టమైన చర్యలు చేపడుతుందని జన్నే మొగిలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, యువ మోర్చ జిల్లా నాయకులు లడే శివ సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, బూత్ అధ్యక్షులు, కడారి చంద్ర మౌళి, బాసాని నవీన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తక్కువ నీరు - ఎక్కువ లాభం... రైతులకు దిక్సూచిగా విత్తన మేళా



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** వానాకాలం పంట కాలంలో వర్షాలు తగ్గే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మొగుళ్ళపల్లి మండల రైతు వేదికలో మూడు రోజుల "విత్తన మేళా" సోమవారం ప్రారంభమైంది. ఈ మేళా ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతుంది. మొగుళ్ళపల్లి రైతు సహకార సంఘ అధ్యక్షులు ఎస్. సంపెల్లి నర్సింగరావు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఎం.డి. రఫీ ముఖ్య అతిథులుగా హాజరై మేళాను ప్రారంభించారు. ఈ ఏడాది వాతావరణ మార్పుల ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించిన నేపథ్యంలో, వ్యవసాయ శాఖ "తక్కువ నీరు - ఎక్కువ లాభం" అనే నినాదంతో ఈ మేళాను నిర్వహిస్తోంది. సాంప్రదాయ వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని అధికారులు రైతులకు సూచించారు. మేళాలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ విస్తరణ అధికారులు వాతావరణానికి అనుగుణమైన సాగు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, కొత్త సాగు పద్ధతుల గురించి రైతులకు వివరించారు. వివిధ విత్తన సంస్థలు, వ్యాపారులు తమ ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. వర్షాలు సరిగా కురవని పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకుండా ఉండేందుకు సరైన సలహాలు, సరైన విత్తనాలు అందించేందుకే ఈ మేళా ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. రైతులందరూ రైతు వేదికను సందర్శించి నిపుణుల సూచనలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ద్వారా సైకిళ్లు అందజేసిన శ్రీనివాసరావు.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామ పాఠశాలకు జూపల్లి శ్రీనివాసరావు సైకిళ్లు సౌండ్ సిస్టం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది సమీక్షంలో. బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్. (బీ=×) ద్వారా తంగళ్ళపల్లి మండలం. కస్బేకట్కూరు గ్రామానికి చెందిన జూపేల్లి శ్రీనివాస్ రావు. తన వంతుగా మండపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు 25 సైకిళ్లు. ఒక సౌండ్ సిస్టం. ప్రైమరీ పాఠశాలకు. ఒక సౌండ్ సిస్టం రెండు కంప్యూటర్లు. సుమారు రెండు లక్షల నలభై వేల రూపాయలతో. తనవంతు సహాయంగా. మండపల్లి గ్రామ పాఠశాలకు. సుమారు రెండు లక్షల 40 వేల రూపాయలకు సైకిల్ ఇతర సౌండ్ సిస్టం కంప్యూటర్లు అందజేశానని. పిల్లలకు ప్రయాణంలో ఇబ్బందులు రాకుండా చదువులో చురుకుతనంగా ఉంటూ పాఠశాలకు సరైన టైంలో చేరుకోవాలని. మేము చదువుకునే సమయంలో కనీసం రవాణా సౌకర్యం లేకుండే ఉండేదని. చదువుకునే టైములో ఎన్ని కష్టాలు పడ్డాము మాకు తెలుసు అని సుదూరంగా వెళ్లి చదువుకునే వాళ్ళమని. ఆ టైంలో మాకు రవాణా మార్గం సుదూర ప్రాంతాల నుండి కాలినడకగా రావడం జరిగిందని ఏమీ అందుబాటులో లేవని. అందువలన పిల్లలు సరైన టైంలో పాఠశాలలకు చేరుకునే విధంగా తమ వంతు సహాయంగా ఇట్టి కార్యక్రమాన్ని చేశానని అలాగే పిల్లలకు సౌండ్ సిస్టం కంప్యూటర్లు భవిష్యత్తులో మంచిగా చదువుకొని. ఏ టువంటి కష్ట నష్టాలు వచ్చినా ఎదుర్కొంటూ పిల్లల తల్లిదండ్రులు కన్న కలలు నెరవేరుస్తూ. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిస్తూ. పిల్లలు చదువులో మంచిగా రాణించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. మండపల్లి గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్. గ్రామపంచాయతీ పాలకవర్గం . సిబ్బంది. కట్కూరు గ్రామ. జూపేల్లి శ్రీనివాసరావు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు. గ్రామ ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు

# మాజీ స్పీకర్ సిరికొండ ఏ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తారో చెప్పాలి

**▶▶భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** బ్రహ్మ దేవుడు అడ్డొచ్చిన మాజీ స్పీకర్ మధుసూదనచారి ఏమ్మెల్యేగా ఏ పార్టీ నుండి ప్రాతినిధ్యం వహిస్తారో చెప్పాలని భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రశ్నించారు.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జనార్ధన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా భూపాలపల్లి నియోజకవర్గం యొక్క బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఉంటారు ఆయన నాయకత్వం లోనే బిఆర్ఎస్ పార్టీ యొక్క కార్యచరణ ఉంటుంది అని వేల మంది కార్యకర్తల సాక్షిగా, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల సాక్షిగా భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేసిన విషయం విధితమే.రాష్ట్రంలో భూపాలపల్లి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన చేస్తున్న పోరాటానికి ప్రజలు బ్రమరధం పడుతున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీని కార్యకర్తలను విచ్చిన్నం చేస్తూ మాజీ స్పీకర్ మధుసూదనాచారి కుమారుడు నిన్న ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బ్రహ్మదేవుడు దిగివచ్చినా సరే భూపాలపల్లి నియోజకవర్గం నుండి మధుసూదనాచారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారు, జిల్లా తెచ్చిన నాయకుడే ఎమ్మెల్యే అని కాలర్ ఎగరేసి చెప్పాలని కార్యకర్తలకు చెప్పడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు.మధుసూదన చారి పార్టీ వ్యవస్థాపక వ్యక్తిగా మాకు మీరంటే చాలా అభిమానం, కానీ పార్టీ విధివిధానాలకు కట్టుబడి పని చేయాల్సిన మీరు,రాష్ట్రంలో పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తో పాటు సమానమైన హోదా శాసనమండలి సభా ప్రతిపక్షనేతగా ఉన్న మీరు భూపాలపల్లి నియోజకవర్గం లో మాత్రం బిఆర్ఎస్ పార్టీని, పార్టీ వర్కర్స్ ను మోసం చేయాలనుకోవడం దేనికి నిదర్శనమో వివరించాలి.భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం నిస్వార్థంగా శ్రమిస్తున్న కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.అధికార కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తున్న ఈ సమయంలో, పార్టీలో అంతర్గత విభేదాలకు తావిచ్చే వ్యాఖ్యలు కార్యకర్తల్లో అయోమయం, నిరుత్సాహాన్ని కలిగిస్తున్నాయి.మీరు మీ కుమారుడు చేసే వ్యాఖ్యలు, పార్టీ అధిష్ఠానం నిర్ణయాలకు భిన్నమైన సందేశాన్ని కార్యకర్తలకు పంపించే ప్రమాదం ఉంది. అభ్యర్థుల ఎంపిక, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై నిర్ణయం తీసుకునే పూర్తి అధికారం పార్టీ అధినాయకత్వానిదే తప్ప, వ్యక్తిగత ప్రకటనల ద్వారా కార్యకర్తలను అయోమయంలోకి నెట్టడం పార్టీ ప్రయోజనాలకు ఏమాత్రం అనుకూలం కాదు.ఒక రాజకీయ పార్టీలో వ్యక్తుల కంటే పార్టీ సిద్ధాంతం, పార్టీ క్రమశిక్షణ, పార్టీ నిర్ణయాలకే అత్యున్నత ప్రాధాన్యం ఉండాలి. వ్యక్తిగత అభిప్రాయాలు లేదా ఆకాంక్షలు కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టించేలా వ్యక్తమైతే, దాని వల్ల లాభపడేది ప్రత్యర్థి పార్టీలే తప్ప బీఆర్ఎస్ కాదు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకుల కుటుంబ సభ్యుల నుంచి వచ్చే ప్రతి వ్యాఖ్య కార్యకర్తలపై ప్రభావం చూపుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలంటే, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త పార్టీ అధిష్ఠానం నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలి. వ్యక్తిగత వర్గాలు, సమాంతర సమావేశాలు, భిన్న సంకేతాలు పార్టీ ఐక్యతను బలహీనపరుస్తాయి. ఇది కార్యకర్తల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసి, ప్రజల్లో పార్టీపై తప్పుడు సందేశాన్ని తీసుకెళ్లే ప్రమాదం ఉంది.అందువల్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భూపాలపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితిపై దృష్టి సారించి, పార్టీ శ్రేణులకు స్పష్టమైన మార్గదర్శకత్వం అందించాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్ట పడుతున్న నిబద్ధత కలిగిన కార్యకర్తల మనోధైర్యాన్ని కాపాడటం,పార్టీలో ఐక్యతను బలోపేతం చేయడం, అధిష్ఠానం నిర్ణయాలకు విరుద్ధంగా సందిగ్ధత కలిగించే చర్యలను నివారించడం అత్యవసరం.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరికీ మా విజ్ఞప్తి ఒక్కటే. మన లక్ష్యం వ్యక్తులను గెలిపించడం కాదు, కేసీఆర్ ఆశయాలను, కేటీఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ భూపాలపల్లి నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరవేయడం, కారు గుర్తు విజయానికి కృషి చేయడం.పార్టీ అధిష్ఠానం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని గౌరవిస్తూ, అధికారికంగా నియమించబడిన నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర వెంకట రమణారెడ్డి నాయకత్వంలో సమిష్టిగా ముందుకు సాగితేనే పార్టీ మరింత బలపడుతుంది కాబట్టి ఆ దిశగా పనిచేద్దామని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల సంపద హరీష్ రెడ్డి సిద్దు అవినాష్ తిరుపతమ్మ మంజుల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి.



**ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జన్నె యుగేందర్....**

**చిట్యాల, నేటిదాత్రి:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు చిట్యాల మండల కేంద్రంలో సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు ప్రభుత్వం గుర్తింపు, సంక్షేమం, ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన పలు హామీలు ఇచ్చారని, వాటిని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఉద్యమకారుల సమస్యలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీని స్వాగతిస్తున్నామని తెలిపారు.ఇప్పటికే కేకే కమిటీ వివిధ ఉద్యమ సంఘాలతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సూచనలు సేకరించిందని, ఇకపై ఆలస్యం చేయకుండా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సాధ మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి కన్నబోయిన అశోక్, ఉపాధ్యక్షులు సంగ రాజేందర్, జాలిగపు కృష్ణయ్య, మద్రి నరేష్, కార్యదర్శులు పువ్వాటి హరికృష్ణ, దొడ్డెశంకర్, బయగాని గణపతి, గుర్రపు రమేష్, వేముల శ్రీనివాస్, కోశాధికారి కంచర్ల కుమారస్వామి, గౌరవ సలహాదారులు చెక్క నర్సయ్య, ఇజ్జిగిరి ఆనందం,బుర్ర రవీందర్,కార్యవర్గ సభ్యులు మోత్కూరు సంతోష్, కాట్రేవుల రాజయ్య, గుగులోతు వెంకట్ నాయక్,

# ప్రజావాణి దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి ఆయన స్వయంగా వినతులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 71 దరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన దరఖాస్తులు తగు చర్యల నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని స్పష్టం చేశారు. బాధితులకు తగిన న్యాయం జరిగేలా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, భూపాలపల్లి ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీజీఉరామ్‌జీ వన మహోత్సవం పచ్చని తిమ్మాపూర్ మన లక్ష్యం.



**చందుర్తి, నేటిధాత్రి:** వన మహోత్సవాన్ని పురస్కరించుకుని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం భారీ స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ఉపాధి హామీ పనుల ప్రదేశంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ కపిల్ల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హరీష్, వీవోడీఏ అధ్యక్షుడు నల్లపు దివాకర్, వార్డు సభ్యులు విజయ జనార్దన్, నీలిమ అశోక్, జమున తిరుపతి, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.చెట్టు నరికితే శిక్ష... చెట్టు పెంచితే రక్షణం అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక మొక్క నాటితే ఒక జీవికి ఆశ్రయం లభిస్తుందని, పచ్చదన పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీ విచ్చి న్నం చేసే చర్యలు మానుకోవాలి

**▶▶పిఏసియస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి....**



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల పిఏసియస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూభూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా భూపాలపల్లి నియోజక వర్గం యొక్క బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఉంటారు ఆయన నాయకత్వంలోనే బిఆర్ఎస్ పార్టీ యొక్క కార్యచరణ ఉంది. వేల మంది కార్యకర్తల సాక్షిగా, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల సాక్షిగా భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేసిన విషయం విధితమే.రాష్ట్రంలోనీ భూపాలపల్లి నియోజకవర్గంలో బిఆర్ ఎస్ పార్టీ ప్రజల పక్షాన చేస్తున్న పోరాటానికి ప్రజలు బ్రమరధం పడుతున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీని కార్యకర్తలను విచ్చిన్నం చేస్తూ మాజీ స్పీకర్ మధుసూదనాచారి కుమారుడు నిన్న ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బ్రహ్మదేవుడు దిగివచ్చినా సరే భూపాలపల్లి నియో జకవర్గం నుండి మధుసూదనాచారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారు, జిల్లా తెచ్చిన నాయకుడే ఎమ్మెల్యే అని కాలర్ ఎగరేసి చెప్పాలని కార్యకర్తలకు చెప్పడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు.పార్టీ వ్యవస్థాపక వ్యక్తిగా మాకు మీరంటే చాలా అభి మానం, కానీ పార్టీ విధివిధా నాలకు కట్టుబడి పని చేయాల్సినమీరు,రాష్ట్రంలో పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తో పాటు సమానమైన హోదా శాసనమండలి సభా ప్రతిప క్షనేతగా ఉన్న మీరు భూపా లపల్లి నియోజకవర్గం లో మాత్రం బిఆర్ఎస్ పార్టీని, పార్టీ వర్కర్స్ ను మోసం చేయాలనుకోవడం దేనికి నిదర్శనమో వివరించాలి.అధికార కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజల సమ స్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తున్న ఈ సమయంలో, పార్టీలో అంతర్గత విభేదా లకు తావిచ్చే వ్యాఖ్యలు కార్యకర్తల్లో అయోమయం, నిరుత్సాహాన్ని కలిగిస్తున్నా యి.కేసీఆర్ ఆశయాలను, కేటీఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ భూపాలపల్లి నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరవే యడం, కారు గుర్తు విజ యానికి కృషి చేయడం.పార్టీ అధిష్ఠానం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని గౌరవిస్తూ, అధి కారికంగా నియమించ బడి న నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర వెంకట రమణారెడ్డి నాయకత్వంలో సమిష్టిగా ముందుకు సాగితేనే పార్టీ మరింత బలపడుతుంది కాబట్టి ఆ దిశగా పనిచేద్దా మని కోరారు.

# దాతల నుండి సేకరించిన డబ్బులు అందజేసిన మాజీఎంపీటీసీ.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన మాసు అనిల్ సింధు దంపతుల కుమారుడు గత పది రోజుల క్రితం స్నానం చేపిస్తున్న సమయంలో పొరపాటున వేడి నీళ్ళు పడి ప్రమాదానికి గురికావడం జరిగింది. ఈ విషయాన్నినేటి ధాత్రి దినపత్రికలో దినపత్రికలో"""దాతలారా నా కుమారుడిని కాపాడండి అప్పన్న హస్తం కోసం వేడుకోలు" అని ప్రచురించడంతో నిరుపేద కుటుంబానికి చెందిన వీరికి వైద్య ఖర్చు కోసం సాయం చెయ్యాలని సామాజిక మాధ్యమాల ద్వారా కోరగా స్పందించిన దాతల నుండి దాదాపు 25000/- ఇరవై అయిదు వేల రూపాయలు సేకరించడం జరిగింది అని మాజీ ఎంపీటీసీ దబ్బేట అనిలు దాతలు సహాయం చేసిన అట్టి డబ్బును సోమవారం రోజున మల్లికా హాస్పిటల్ లో అనిల్ సింధు దంపతులకు అందజేయడం జరిగిందితెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో బోనమెత్తిన జనం...



**జహీరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచేది బోనాల పండుగ. యూసుపూర్ గ్రామంలో అన్ని వర్గాల వారు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ పండుగ జరుపుకున్నారు.

యేటా ఆషాఢమాసం మొదట్లో ప్రారంభమై నెలాఖరు వరకు బోనాలు కొనసాగుతాయి.

ఈ పండుగ సీజన్‌లో గ్రామంలో బంధువులతో కళకళలాడుతుందని గ్రామ పెద్దలు అనుకుంటున్నారు. రాయికోడ్ మండల యూసుపూర్ గ్రామ సర్పంచ్ సంగారెడ్డి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామ దేవత దుర్గమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ఆదివారం బోనాల జాతర ఘనంగా నిర్వహించారు.బోనాలు, అమ్మవారి ఊరేగింపు ఆరంభకుడిగా పోతరాజును చెప్పుకోవచ్చు. బోనాల పండుగలో పోతరాజులు డప్పు చప్పుడుకు అనుగుణంగా నృత్యం చేస్తూ, చేతిలోని చెర్నకోలను తిప్పుతూ ముందుండి ఉత్సవాలను కొనసాగించారు అమ్మా దుర్గమ్మ తల్లి అందుకో ఆషాఢ మాస బోనం. వర్షాల (కొత్త నీటి) నుంచి వచ్చే వ్యాధుల నుంచి మా కుటుంబాలను చల్లగా కాపాడమ్మా!" అంటూ భక్తులు ఆషాఢ మాసంలో అమ్మ వారిని వేడుకుంటూ బోనాల(లు) సమర్పించారు,


# ఓటర్ల జాబితా ప్రక్షాళన కు సర్ ప్రక్రియ ఎంతో కీలకం

**▶▶బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి...**



**శాయంపేట, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సర్ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవ రణ ప్రక్రియను బీజేపీ మం డల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జన్నే మొగిలి మాట్లా డుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, జాబితాలో ఉన్న తప్పులను సరిచేయడం కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. సర్ ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, డూప్లికేట్ ఓట్లను గుర్తించడం, పేరు, చిరునామా తదితర వివ రాల్లో ఉన్న తప్పులను సరిచేయడం జరుగుతుం దని తెలిపారు. అర్హత కలి గిన ఒక్క ఓటరు పేరు కూ డా జాబితా నుంచి తొల గిపోకుండా అధికారులు, దీూలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సర్ ప్రక్రి యను నిర్వహించాలని జన్నే మొగిలి కోరారు. అదే సమయంలో అర్హత లేని, డూప్లికేట్ ఓట్లను గుర్తించి ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడం ద్వారా ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు.ప్రజలు కూడా సార్ ప్రక్రియపై అవగాహన కలిగి తమ ఓటు వివరా లను తప్పనిసరిగా పరిశీ లించుకోవాలని, ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసు కెళ్లాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణ కోసం బీజేపీ శ్రేణులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ సహకరిస్తాయని జన్నే మొగిలి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, యువ మోర్చ జిల్లా నాయకులు లడే శివ సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, బూత్ అధ్యక్షులు, కడారి చంద్రమౌళి,బాసాని నవీన్, పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# సీఎం ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి



**▶▶కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశాలు...**

**వనపర్తి, నేటిదాత్రి:** వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను జిల్లా అధికారులు పరిష్కరిం చాలని కొరారు .సీఎం, కార్యాలయం నుండి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఆర్డీవో కార్యాలయం ప్రజావాణి నిర్వహించారు ఈ ప్రజావాణిలో జెడ్పి సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, శిక్షణ ఉప కలెక్టర్లు మేడం శ్రావ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్....**



సూర్యాపేట, నేటిధాత్రి: ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 60 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 11,డిపిఓ 6, డి ఏం అండ్ హెచ్ ఓ 5, మిగిలిన 16 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్ఓ వెంకటరమణ, సిపిఓ కిషన్, డిఇఓ అశోక్ జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

# ఆర్కే సీడ్స్‌లో వ్యవసాయ అధికారుల ఆకస్మిక తనిఖీ

**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని ఆర్కే సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువులు,విత్తనాల విక్రయ కేంద్రంలో సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మిర్చి విత్తనాల నాణ్యతపై పలువురు రైతులు వ్యక్తం చేసిన అనుమానాలను సుమోటోగా స్వీకరించిన అధికారులు,విత్తనాల నాణ్యతను పరిశీలించేందుకు ఈ

మిర్చి విత్తనాల నమూనాల సేకరణ...





తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా నడికూడ మండలం వరకోలు గ్రామానికి చెందిన రైతులు గాజుల రాజు,జంగే శ్రీనివాస్,పగిడే రతన్‌రావు,ఢైగ రాజేశ్వర్‌రావు,కాట్రపల్లి శంకర్,పద్మలను పిలిపించి,వారు కొనుగోలు చేసిన మిర్చి విత్తనాల బిల్లులను పరిశీలించారు.అనంతరం రైతుల పూర్తి వాంగ్మూలాన్ని నమోదు చేశారు.రైతులు తమ వాంగ్మూలంలో మిర్చి విత్తనాల మొలక శాతం సుమారు 90 శాతం వరకు నమోదైనట్లు అధికారులకు తెలిపారు.అనంతరం సంబంధిత రైతుల సమక్షంలో పంచనామా నిర్వహించి,దామిని 541' రకానికి చెందిన మిర్చి విత్తనాల నమూనాలను సేకరించారు.సేకరించిన నమూనాలను నాణ్యతా పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ విత్తన పరీక్షా కేంద్రానికి పంపించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రయోగశాల నివేదికలో విత్తనాల నాణ్యత లోపించినట్లు లేదా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే సంబంధిత డీలర్‌పై విత్తనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలను విక్రయించినా,ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన విత్తనాలను రైతులకు బిల్లు లేదా రసీదు లేకుండా విక్రయించినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని, ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లు తీసుకుని భద్రపరచుకోవాలని అధికారులు రైతులకు సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీ వాతావరణాన్ని క్రమశిక్షణను దెబ్బతీస్తే క్షమించము



గణపురం బిఆర్ఎస్ నాయకులు....

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ పార్టీ సభ్యులు నిర్వహించిన ప్రెస్ మీట్ లో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహ రావు మాట్లాడుతూఅనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకుని, పూర్తి ఆయురారోగ్యాలతో తిరిగిరావాలని గణపురం మండల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు భగవంతుడిని ప్రార్థిస్తూనమన్నారుభూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పార్టీ ని ముందుకు నడిపే నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డి కి అని పలుమార్లు స్పష్టం చేసిన బి ఆర్ ఎస్ అధిష్టానం ఆయన అనారోగ్యం పాలైన విషయం తెలియగానే ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులతో పాటు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు వెంటనే స్పందించి, ఆసుపత్రికి వచ్చి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కి షిఫ్ట్ చేయించడం జరిగింది కానీ ఈ భూపాలపల్లి లో మాత్రం నిన్న విచిత్ర ఘటన జరిగింది జిల్లా పార్టీ యంత్రంగం,నాయకులు,కార్యకర్తలు ఇతర పార్టీ పెద్దలు కూడా వాళ్ళ తమ పనులను రద్దు చేసుకొని పెద్ది సుదర్శన్ రెడ్డి కోలుకోవాలని హాస్పిటల్ ఎదుట ఉంటే ఈ భూపాలపల్లి లో మాత్రం శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనాచారి కుమారుడు ప్రశాంత్ నిన్న ఒక మీటింగ్ నిర్వహించడంపై ఆ మీటింగ్ ఏ పార్టీకి సంబంధించిందో తమకు అర్థం కాలేదని విమర్శించారు టికెట్ అభ్యర్థిత్వంపై నిన్నటి మీటింగ్‌లో ప్రశాంత్ మాట్లాడుతూ "మళ్ళీ నెక్స్ట్ మా నాన్నగారే ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా నిల్చుంటారు" అని చెప్పడంపై ఈ నిర్ణయం మీ నాన్నగారిది లేదా మీ సొంత నిర్ణయమా అని నిలదీశారు. బిఆర్ఎస్ అధిష్టానం కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు ఇప్పటికే స్పష్టం చేస్తూ, రానున్న రోజుల్లో కూడా భూపాలపల్లి బాధ్యతలు గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల్లోనే ఉంటాయని, ఆయనే ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని వెల్లడించారని గుర్తుచేశారు గతంలో కూడా ఇటువంటి ఇలాంటి వాక్యాలు,కోవర్టు రాజకీయాల వల్లే రమణారెడ్డి ఓటమికి బిఆర్ఎస్ పార్టీ ఓటమికి కొందరు బాధ్యులయ్యారన్నారు కేసీఆర్ మధుసూదనాచారి కి ఎంతో గౌరవమిచ్చి ఎమ్మెల్సీ పదవితో పాటు శాసనమండలి ప్రతిపక్ష నేతగా అవకాశమిచ్చారని, అలాంటి గౌరవాన్ని ప్రశాంత్ తన తొందరపాటు చర్యలతో దిగజారుస్తున్నారని మండిపడ్డారు.నిజంగా అభ్యర్థిత్వంపై ఏమైనా ఉంటే నేరుగా అధినేత కేసీఆర్ వద్దకు వెళ్లి మాట్లాడుకోవాలని, అంతేకానీ సొంత నిర్ణయాలు ప్రకటిస్తూ పార్టీ వాతావరణాన్ని, క్రమశిక్షణను దెబ్బతీస్తే బిఆర్ఎస్ కార్యకర్తలు ఎంతమాత్రం క్షమించరని ఈ సందర్భంగా హెచ్చరించారు

# విద్యా ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం.



జిల్లా నోడల్ అధికారి భూక్య వెంకన్న.

**చిట్యాల, నేటిధాత్రి:** విద్యార్థుల విద్యా ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లల విద్యలో భాగస్వాములు కావాలని ఇంటర్మీడియట్ విద్య జిల్లా నోడల్ అధికారి భూక్య వెంకన్న అన్నారు. సోమవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బి. శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన పేరెంట్స్--టీచర్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తవటం లక్ష్మి, ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, కళాశాల అభివృద్ధికి దాతగా నిలుస్తున్న బీరవోలు నిర్మల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు, ఈఏపీసెట్ తదితర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. జిల్లా నోడల్ అధికారి భూక్య వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా చూసుకోవడం, వారి చదువుపై నిరంతరం పర్యవేక్షణ చేయడం, కళాశాల కార్యకలాపాలపై అవగాహన కలిగి ఉండడం వంటి అంశాల్లో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. పేరెంట్స్--టీచర్స్ సమావేశాలకు ప్రతి తల్లిదండ్రులు హాజరై పిల్లల చదువు, ప్రగతి గురించి అధ్యాపకులతో చర్చించాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రిన్సిపల్ బి. శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యాధునిక సాంకేతికతతో డిజిటల్ బోధన అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు పోటీ పరీక్షల శిక్షణ, డిజిటల్ లెర్నింగ్, సమస్యల పరిష్కార నైపుణ్యాలు, యోగ, ధ్యానం, సమయ నిర్వహణ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, స్వీయ క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సహకార భావం వంటి అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అందుబాటులో ఉన్న నాణ్యమైన ఉచిత విద్యా సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సివిల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ భవన్లో జరిగిన ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా బంద్ సుజాత అధ్యక్షులుగా బుర్ర స్వాతి ఆఫీస్ బేరర్లుగా గా సుస్మితా స్వరాజ్, రుద్రమరాజు ,దీపక్ వాత్సల్యత, కిరణ్మయి, వంశీ ఉపాధ్యక్షులుగా లవన్, విష్ణు రమ్య, సహాయ కార్యదర్శులుగా బాలకృష్ణ, ట్రెసరర్ గా అస్రిక్, సోషల్ మీడియా ఇంచార్జీ గా రోహన్ తేజ జిల్లా కమిటీ సభ్యులు గా అభినయ్ హిందూ మనోజ్ లు ఉన్నారు తదనంతరం జిల్లాకి లా కాలేజ్ ఇంజనీరింగ్ నవోదయ కాలేజీలు ఏర్పాటు చేయాలని జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సుస్మిత స్వరాజ్ తీర్మానాలు ప్రవేశపెట్టగా అధ్యక్ష వర్గం దీనిని ఆమోదించింది , నూతన కమిటీ ఉద్దేశించి ముఖ్యఅతిథిగా హాజరైన ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వేమన మాట్లాడుతూ ఈ దేశంలో అంబేద్కర్ మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే భగత్ సింగ్ కొనసాగించే దానికోసం విద్యారంగ సమస్యలపై జిల్లా కమిటీ నిరంతరాయంగా మహనీయుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలని సూచించి నూతన జిల్లా కమిటీకి ఆయన అభినందనలు తెలియజేశారు.

# జీవో 25ను సవరించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 50 శాతం పిట్మెంటుతో పిఆర్సి ప్రకటించాలని డిమాండ్



హక్కుల సాధనే పీఎస్‌హెచ్‌ఎమ్‌ఏ సంఘం ప్రధాన ధ్యేయం....

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో హక్కుల సాధనే పీఎస్‌హెచ్‌ఎమ్‌ఏ సంఘం ప్రధాన ధ్యేయమని పీఎస్‌హెచ్‌ఎమ్‌ఏ జయశంకర్ జిల్లా అధ్యక్షుడు ఎల్. గణపతి, ప్రధాన కార్యదర్శి పంచిక భగవాన్ రెడ్డి లు అన్నారు. సోమవారం ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు గణపురం మోడల్ స్కూల్ శిక్షణ కేంద్రంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు పట్టుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎల్. గణపతి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలకు ప్రతికూలంగా ఉన్న జీవో 25ను సవరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే 50 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేసి, పే యూనిట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పంచిక భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులందరికీ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారం, వారి హక్కులు, సౌకర్యాల కోసం సంఘం కృషి చేస్తూ విద్యా అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టి. రాజిరెడ్డి, ఎల్. రమేష్ నాయక్, పసుల భద్రయ్య, బి. శ్రీనివాస్, కె. శ్రీనివాస్ రెడ్డి, బిల్ల విజయ, గీతారాణి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలాం ఆశయాలు విద్యార్థులకు ఆదర్శం



కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్...

**కేసముద్రం, నేటిధాత్రి:** భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, "మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా పేరుగాంచిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా సోమవారం శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం నిరాడంబర జీవితం, దేశాభివృద్ధి కోసం చేసిన సేవలు, యువతపై ఉంచిన విశ్వాసం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని కలాం సందేశాన్ని గుర్తు చేశారు. కలలు కనడం మాత్రమే కాకుండా వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించాలని ఆయన సూచించిన మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కలాం జీవిత విశేషాలను, శాస్త్ర సాంకేతిక రంగంలో ఆయన చేసిన విశేష కృషిని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కలాం సూక్తులను చదివి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో విత్తనమేళా జలసిరి పై అవగాహన కార్యక్రమం

**నడికూడ, నేటిధాత్రి:** రైతు వేదికలో రైతులకు నాణ్యమైన కంది విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు విత్తనమేళా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలు వేసుకోవాలని అందులో కంది పంట చాలా అనుకూలమని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, వాతావరణంలో ఏర్పడుతున్న అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరమున్న పంటల కంటే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని నడికూడ మండల వ్యవసాయ అధికారి సూచించారు. ముఖ్యంగా కంది, పెసర, మినుములు, జొన్న,సజ్జ, రాగులు, నువ్వులు వంటి ఆరుతడి పంటలు తక్కువ నీటితో మంచి దిగుబడిని అందించే అవకాశముందని తెలిపారు. వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటల విస్తీర్ణాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా రైతులు పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా



ఎదుర్కొనవచ్చని పేర్కొన్నారు. విత్తనాల ఎంపిక,విత్తన శుద్ధి,సరైన విత్తే దూరం, సమతుల్య ఎరువుల వినియోగం,కలుపు నివారణ వంటి శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ విత్తనమేళా మరో రెండు రోజులు ఉంటుంది కాబట్టి రైతులు సద్వినియోగం చేసుకుని వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో ఉన్న నాణ్యమైన కంది విత్తనాలను కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించాలని,అలాగే కూరగాయల విత్తనాలు కూడా అందుబాటులో ఉంచుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ తెలిపారు. అదేవిధంగా నడికూడ రైతు వేదికలో జలసిరి కార్యక్రమంలో భాగంగా ఫార్మ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, వర్షపు నీటిని ఫార్మ్ పాండ్స్‌లో నిల్వ చేసుకోవడం ద్వారా పంటలకు అవసరమైన సమయంలో నీటిని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఫార్మ్ పాండ్స్ ద్వారా భూగర్భ జలాల పెరుగుదల,నీటి సంరక్షణ, సాగునీటి అందుబాటు మెరుగుపడి రైతులకు స్థిరమైన దిగుబడులు సాధించడానికి దోహదపడుతుందని వివరించారు. రైతులు తమ వ్యవసాయ భూముల్లో సాధ్యమైనంత మేరకు ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్, గోపినాథ్,భాస్కర్, రామకృష్ణ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుల పుట్టినరోజు వేడుకలు

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణపురం బిఆర్ఎస్ మాజీ మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కేకు కట్ చేసి స్వీట్లు పంచి పెట్టి ఎంతోఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పరుశు రాంపల్లి సర్పంచి ఉడత సాంబయ్య గణపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరేటి



పూర్ణచందర్ యువ నాయకుడు గాజర్ల చింటూ మామిండ్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు ఆంగ్లం లోనే బోధించాలి..



ఆంగ్లంలోనే మాట్లాడాలి...


మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి...

**కేసముద్రం,నేటిధాత్రి:** ఉపాధ్యా యులు ఆంగ్లంలోనే బోధించాలి,విద్యార్థు లతో ఆంగ్లంలోనే మాట్లాడాలని కోర్సు డైరెక్టర్,కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. ఎఫ్ఎల్ఎన్ ఎన్రిచ్మెంట్ కార్యక్రమం లో భాగంగా 3 వ రోజు సోమవారం కేసముద్రం విలేజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లము, గణితం పై ఉపాధ్యా యులకు ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా వ్యవహ రిస్తున్న మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడు తూ..ఉపాధ్యాయు లందరూ తరగతి గదిలో బోధన చేసేట ప్పుడు ఏ పిల్లలైతే అభ్యసనంలో వెనుకబడి ఉంటారో వారిని గుర్తించి ఒక గ్రూపుగా విభజించి లక్ష్యాధారిత బోధనను కొనసాగించాలని, అదేవిధంగా మారిన కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులందరూ చక్కగా ఆంగ్లం నేర్చు కుని ఆంగ్లంలోనే విద్యా బోధనను కొనసాగిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, తాళ్లపూస పల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య,ఆర్పీలు వట్నాల సత్యనారాయణ,వై. అశోక్,వి. భాస్కర రావు,ఎన్నం భాస్కర్, కె.సురేష్ తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ముసుగులో వందల కోట్ల దోపిడీ యూజీడీ పనులను వెంటనే నిలిపివేయాలి.

మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్....

**కోదాడ, నేటిధాత్రి:** అభివృద్ధి ముసుగులో అవినీతి కోదాడ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యూజీడి పనుల్లో కోట్లాది రూపాయల కమిషన్లు దండుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని వారి నివాసం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ... ఈ ప్రొక్యూర్మెంట్ పోర్టల్ రికార్డుల ప్రకారం యూజీడి పనుల టెండర్ విలువ రూ. 182 కోట్లు కాగా, రూ. 258 కోట్లుగా ఎలా ప్రకటించారని, రూ. 76 కోట్ల తేడాపై వివరణ ఇవ్వాలని నిలదీశారు. అలాగే దివాలా కంపెనీకి కట్టబెట్టడం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న దివాలా ప్రక్రియలోని కంపెనీకి పనులు అప్పగించడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దంపతులు కమిషన్ల కోసం ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న యూజీడి పనులు ప్రజలకు ప్రయోజనం చేకూర్చడం కంటే కొత్త సమస్యలకు దారి తీసే అవకాశం



ఉందని ఆయన పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే నర్సరీలో నాటిన మొక్కలు ఎండి పోతున్న పట్టించుకునే పరిస్థితి లేదని, అలాగే మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ కూడా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ఈ విషయాలపై మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించగా సిబ్బంది కొరత ఉందని సమాధానం చెప్పారని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మున్సిపాలిటీలో 70 మంది కార్మికులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించడం జరిగిందని ప్రభుత్వం మారిన తర్వాత వారందరిని తొలగించడంతో పట్టణ పారిశుధ్యం నిర్వహణ వ్యవస్థకు దెబ్బతిన్నాయనన్నారు. ఇప్పటికైనా ఈ నాసిరకపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యూజీడి పనులపై జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని యూజీడీ పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని బ్లాక్ లిస్టులో ఉన్న కాంట్రాక్ట్ ను రద్దుచేసి నాణ్యత ప్రమాలతో పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుల పుట్టినరోజు వేడుకలు

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణపురం బిఆర్ఎస్ మాజీ మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కేకు కట్ చేసి స్వీట్లు పంచి పెట్టి ఎంతోఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పరుశు రాంపల్లి సర్పంచి ఉడత సాంబయ్య గణపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరేటి పూర్ణచందర్ యువ నాయకుడు గాజర్ల చింటూ మామిండ్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు



# స్వయం సాయక సంఘాల మహిళలు కుట్టించిన యూనిఫామ్ ను పరిశీలించిన ఎంపీడీవో స్వరూప



కొడిమ్యాల, నేటిధాత్రి: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కెజిబివి స్కూల్ ను ఎంపిడిఓ స్వరూప సందర్శించి సంద్రాలపల్లి స్వయం సహాయక సంఘాల మహిళలు కుట్టించి ఇచ్చిన యూనిఫామ్ ను పరిశీంచడంతో పాటు, కుట్టించిన మహిళలతో, సిబ్బందితో, పిల్లలతో కూడా మాట్లాడం జరిగింది. తనంతరం తరగతి గదులు, వంట శాలలను పరిశీలంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెజిబివి స్కూల్ స్పెషల్ ఆఫీసర్ లావణ్య ఎపియం మల్లేశం, మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, విఓఏ దుర్గేష్ పాఠశాల సిబ్బంది, సెక్రెటరీ పాల్గొన్నారు.


# గీతం నృత్య స్టూడియోలను ప్రారంభించిన కళైమామణి నందిని రమణి



పాటన్‌చేరు, నేటిధాత్రి: ప్రముఖ భరతనాట్య కళాకారిణి, పండితురాలు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళైమామణి నందిని రమణి, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం కొత్తగా స్థాపించిన నృత్య స్టూడియోను సోమవారం ప్రారంభించారు. ఈ అత్యాధునిక సౌకర్యాలు, కళా విద్యను బలోపేతం చేయడానికి, సృజనాత్మక అభ్యాసం, కళాత్మక నైపుణ్యం కోసం



విద్యార్థులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించడానికి గీతం నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. తొలుత ఆమె గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఇండక్షన్ కార్యక్రమంలో 'నృత్యం, సంస్కృతి, సమాజం' అనే అంశంపై స్ఫూర్తిదాయక ఉపన్యాసం చేశారు. నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నృత్యం, సంస్కృతి, సమాజం మధ్య ఉన్న విడదీయరాని బంధాన్ని నందిని రమణి అనర్గళంగా



వివరించారు. ప్రదర్శన కళలు భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో, అలాగే వ్యక్తిగత శీలాన్ని, సామూహిక గుర్తింపును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె నొక్కి చెప్పారు. ప్రఖ్యాత విదుషి టి. బాలసరస్వతితో తనకున్న అనుబంధానికి సంబంధించిన మధుర జ్ఞాపకాలను కూడా ఆమె పంచుకున్నారు. భారతదేశపు అత్యంత విశిష్టమైన శాస్త్రీయ నృత్య సంప్రదాయాలలో ఒకటైన దాని గురించి విద్యార్థులకు అరుదైన అంతర్దృష్టులను అందించారు. అలాగే పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ రచించిన బెహాగ్ రాగంలోని ఒక జావళి ఆకర్షణీయమైన ప్రదర్శనతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ జావళిని ఆమె బాలమ్మ (విదుషి టి. బాలసరస్వతి) వద్ద నేరుగా నేర్చుకున్నారు. ఆమె ప్రదర్శన, విద్యార్థులు, అధ్యాపకులకు ప్రఖ్యాత బాలసరస్వతి శైలి యొక్క ప్రామాణిక అనుభూతిని అందించడమే గాక, ఉత్సాహభరితమైన ప్రశంసలనుఅందుకుంది. నందిని రమణి విజ్ఞానదాయమైన సంభాషణకు లలిత, ప్రదర్శన కళల విభాగం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఆమె పర్యటన, భారతదేశపు కాలాతీత శాస్త్రీయ నృత్య వారసత్వం పట్ల, సమకాలీన సమాజంలో దాని నిరంతర ప్రాముఖ్యత పట్ల విద్యార్థులలో లోతైన అవగాహనను పెంపొందించడానికి స్ఫూర్తినిచ్చిందరి పేర్కొంది.

# అబ్దుల్ కలాం జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకం..

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...
- పటాన్చెరులో ఘనంగా మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు...



పాటన్‌చేరు, నేటిధాత్రి: అత్యంత సామాన్య కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి.. భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టడంతో పాటు రక్షణ రంగంలో మిస్సైల్ మెన్ గా గుర్తింపు పొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని పటాన్చెరు



శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గల అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రత్యేకంగా కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలోనే ఆయన కాంస్య విగ్రహాన్ని సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతిరోజు ఆయన విగ్రహాన్ని చూసినప్పుడల్లా ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తిపెంపొందించుకోవాలని కోరారు.

ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలను తరిమి కొట్టాల్సిన గురుతర బాధ్యత విద్యార్థి లోకంపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, అశోక్, పృథ్వీరాజ్, వెంకటేష్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# టిపి యు ఎస్ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



కేసముద్రం, నేటిధాత్రి: ఆగస్టు 1న విద్యా, ఉపాధ్యాయ సమస్యలపై టి పి యు ఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా పోస్టర్‌ను శిక్షణ తరగతుల విరామ సమయంలో కేసముద్రం మండలంలో మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి సమక్షంలో ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి పి యు ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కత్తి శ్రీశైలం మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు, పీఆర్సీ అమలు, సీపీఎస్ సమస్య పరిష్కారం, పెన్షనర్లకు రావలసిన బకాయిలు మరియు ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయడం మనందరి బాధ్యత అని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని సంఘ ప్రతినిధులు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ,తాళ్ళ పూసపల్లి ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, మరియు టి పి యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కత్తి శ్రీశైలం, సభ్యులు ఎన్నం లక్ష్మణమూర్తి , రామారావు మరియు టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వట్నాల సత్యనారాయణ, నాగనబోయిన వెంకటేశ్వర్లు మహిళా ఉపాధ్యాయులు రాధిక, మాధవీలత, కృష్ణవేణి, సుప్రియ, మేరి తదితరులు పాల్గొన్నారు.

# గోమాత సన్మాన్ అభియాన్ విజయవంతం



- గోమాతను జాతీయ మాతగా ప్రకటించాలని భవాని సతీష్ డిమాండ్....
- 70 వేల సంతకాల వినతిపత్రం కలెక్టర్‌కు సమర్పణ...

మంచిర్యాల, నేటిధాత్రి: మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని శ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయంలో గో సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించిన "గోమాత సన్మాన్ అభియాన్" సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సేకరించిన 70 వేల సంతకాల వినతిపత్రాలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,ప్రధాన అర్చకులు భవాని సతీష్ పాల్గొని మాట్లాడుతూ.. గోమాతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే "జాతీయ మాత"గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోవు భారతీయ సంస్కృతి,వ్యవసాయం,పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. "గోవు బ్రతికితేనే భూమి బ్రతుకుతుంది.. భూమిపై మానవ మనుగడకు గోవు ఎంతో అవసరం" అని ఆయన అన్నారు. గో ఉత్పత్తుల వినియోగం మానవ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని,భారతీయ సంప్రదాయంలో



గోమాతకు అత్యున్నత స్థానం ఉందని వివరించారు. శ్రీకృష్ణుడు గోవులను మేపడం,శ్రీరాముడు గోరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, ఛత్రపతి శివాజీ మహారాజ్ చిన్న వయసులోనే గోవుల సంరక్షణకు కృషి చేయడం వంటి చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ, గోరక్షణను ప్రతి హిందువు,ప్రతి పౌరుడు తన బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. అలాగే దేవాలయాల పరిరక్షణకు కూడా సమాజం ముందుకు రావాలని కోరారు. గోమాత పట్ల భక్తి, గౌరవాన్ని పెంపొందించే ఈ సంతకాల మహాయజ్ఞంలో చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయం గురువు భవాని సతీష్,హిందూ ఉత్సవ సమితి కార్యదర్శి కర్ణకంటి రవీందర్,రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గో సేవ సంయోజక్ వేముల హరిప్రసాద్, విశ్వనాథ ఆలయ మాజీ చైర్మన్ దొంతుల ముకేశ్,విశ్వహిందూ పరిషత్ జిల్లా గోరక్షక్ ప్రముఖ్ దూట రాజా సమయ్య,రాజేందర్,నాగారపు సంతోష్,మందమర్రి ఉత్సవ సమితి సభ్యులు,సుమారు 100 మంది మహిళా సేవకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



**కుటుంబ సభ్యులతో కలిసి ఎన్యూమరేషన్ ఫారం సమర్పణ..**

పాటన్‌చేరు, నేటిధాత్రి: పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నింపి సంబంధిత ఎన్నికల అధికారులకు అందచేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రతి ఓటరుని కలవండి.. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములను చేయండి..

- పటాన్చెరు ప్రగతిలో ప్రతి ఓటు అత్యంత కీలకం..
- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..
- ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు..

పాటన్‌చేరు, నేటిధాత్రి: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని.. పటాన్చెరు నియోజకవర్గం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చెందాలంటే అర్హత కలిగిన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తమ వివరాలు సమర్పించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ముత్తంగి డివిజన్ పరిధిలోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో ఎస్ఐఆర్ అంశం పైన ముత్తంగి డివిజన్, ఇస్నాపూర్ మున్సిపాలిటీల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఆశించిన మేరకు జరగడంలేదని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం వరకు 61.21 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,



సీనియర్ నాయకులు ప్రతి రోజు కాలనీలలో తిరుగుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పాల్గొనని ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి.. తమ వివరాలు నమోదు చేయించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పార్టీలు బిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను తొలగించే అవకాశం ఉందని.. ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నెమ్మదిగా కొనసాగుతుందని..రాబోయే వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసుకొని ముందుకు కొనసాగాలని సూచించారు. సమిష్టి కృషితో ఎస్ఐఆర్ అంశంలో రాష్ట్రంలోనే నంబర్ వన్ గా పటాన్చెరు నియోజకవర్గాన్ని నిలపాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పటాన్చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, పాండు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు ఉపేందర్, శ్రీకాంత్, కుమార్ గౌడ్, శ్రీనివాస్, మేరాజ్ ఖాన్, కొమరయ్య, రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య...**

మంచిర్యాల, నేటిధాత్రి: ఉపాధ్యాయులకు అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.

సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి మండల విద్యాధికారి తిరుపతి రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాస స్థాయిని మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.

ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యాజ్ఞానం, కార్యాచరణ ఆధారిత బోధన, వినూత్న బోధనా పద్ధతుల అమలుపై ప్రత్యేక



దృష్టి సారించి ప్రతి విద్యార్థిలో నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. 2026--27 విద్యా సంవత్సరంలో జిల్లాలో ఎంపికైన ఫౌండేషన్ పాఠశాలల్లో ఎఫ్.ఎల్.ఎం. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. పి.జి.ఐ. సూచికలలో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. 3 రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణలో బోధన--అభ్యాస ప్రక్రియను మరింత ప్రభావవంతంగా రూపొందించడం,విద్యార్థులలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించడం,తరగతి గది నిర్వహణలో ఆధునిక విధానాలను అమలు చేయడం వంటి అంశాలపై మాస్టర్ ట్రైనర్లు,నిపుణులు సమగ్ర అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.ఓ. జంబోజు సత్తయ్య,హాజీపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి,ఎంఐఎస్ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు,ఫౌండేషన్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దొరకుంట గ్రామంలో మొక్కలు నాటిన రూరల్ ఎస్సై యాకూబ్.

**గ్రామ సర్పంచ్ పాలకి సురేష్...**



కోదాడ, నేటిధాత్రి: వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం కోదాడ మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో రూరల్ ఎస్సై ఎస్.కె. యాకూబ్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ ఎస్సై ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మన చుట్టూ ఉన్న పరిసరాలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. అలాగే బాధ్యతగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత అందరిపై ఉందని చెట్లు మనకు ప్రాణవాయువును అందిస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పత్తిపాక రమాదేవి, వార్డ్ మెంబర్ దాసరి ఉమా, పత్తిపాక వెంకటేశ్వర్లు, దాసరి వీరబాబు, పోలీస్ సిబ్బంది ధనుంజయ్, రాజేష్, నాగేంద్రబాబు, వెంకటేశ్వర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలుర వసతి గృహం వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

- లోతైన విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్....
- అక్రమ వసూళ్లపై జిల్లా కలెక్టర్‌కు విద్యార్థి సంఘాల ఫిర్యాదు...

మంచిర్యాల, నేటిధాత్రి: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న గిరిజన బాలుర పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో విద్యార్థుల నుంచి స్కాలర్‌షిప్ దరఖాస్తుల పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలపై సంబంధిత వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ..

గిరిజన బాలుర వసతి గృహంలో స్కాలర్‌షిప్ దరఖాస్తుల పేరుతో అమాయక విద్యార్థుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.600 చొప్పున అక్రమంగా వసూలు చేశారని ఆరోపించారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వార్డెన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారికి



ఫిర్యాదు చేసినప్పటికీ,విచారణ పేరుతో అసలు బాధ్యులపై చర్యలు తీసుకోకుండా ఇద్దరు విద్యార్థులపై బాధ్యతను మోపే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. ఘటనపై నిష్పక్షికంగా,లోతైన విచారణ నిర్వహించి అక్రమ వసూళ్లకు పాల్పడిన వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, నేషనల్ స్టూడెంట్ కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బచ్చలి అభిరామ్,అంబేద్కర్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అవునూరి ప్రసాద్, విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా కన్వీనర్ అంకం సాగర్, పలువురు విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఆరోగ్య ధాత్రి

## ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

## వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ౌ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ౌ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

## ఐదు విటమిన్లు తప్పనిసరి!

ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.



విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

## సత్తువ పిండి



మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాటాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

## ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

## గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

## పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# ఎస్ఐఆర్‌లో రాష్ట్రంలో 4వ స్థానానికి పరకాల



●ప్రణాళికాబద్ధమైన కార్యాచరణకు రాష్ట్రస్థాయి గుర్తింపు..

●ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నాయకత్వంలో మెరుగైన ఫలితం....

పరకాల,నేటిధాత్రి:

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియలో 119 అసెంబ్లీ నియోజకవర్గాల మధ్య పరకాల నియోజకవర్గం రాష్ట్రంలో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వెల్లడించారు.నియోజకవర్గంలో చేపట్టిన ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ,క్షేత్రస్థాయి సమన్వయం,పార్టీ యంత్రాంగం సమిష్టి కృషికి ఈ ఫలితం రాష్ట్రస్థాయిలో లభించిన గుర్తింపుగా నిలిచింది.ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచే నియోజకవర్గంలో ప్రత్యేక కార్యాచరణను అమలు చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,ప్రతి మండలంలో పార్టీ యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ దశలవారీ సమీక్షలు నిర్వహించారు. బీఎల్ఏలు,క్లస్టర్ ఇన్‌చార్జిలు,మండల, పట్టణ,డివిజన్ స్థాయి నాయకులతో నిరంతరం సమావేశాలు నిర్వహించి ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.క్షేత్రస్థాయిలో ఎదురైన సమస్యలను వెంటనే పరిష్కరించేలా మార్గనిర్దేశం చేయడంతో కార్యాచరణ నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగింది.బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ యంత్రాంగంలో సమన్వయాన్ని బలోపేతం చేయడం,బాధ్యతలను స్పష్టంగా విభజించడం, అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించడం ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియలో ఆశించిన ఫలితాలు సాధించినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నాలుగో స్థానం దక్కించుకోవడం సంస్థాగతంగా పరకాల నియోజకవర్గ సామర్థ్యాన్ని ప్రతిబింబించే అంశంగా వారు అభివర్ణించారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కార్యశైలిలో క్షేత్రస్థాయి పర్యవేక్షణకు, కార్యాచరణ అమలుపై నిరంతర సమీక్షకు ప్రాధాన్యం కనిపించింది.కార్యకర్తలతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ ప్రతి దశలో కార్యాచరణను సమీక్షించడం వల్ల పార్టీ యంత్రాంగంలో మరింత చురుకుదనం పెరిగింది.ఎస్ఐఆర్ ప్రక్రియలో విశేషంగా కృషి చేసిన బీఎల్ఏలు,క్లస్టర్ ఇన్‌చార్జిలు,మండల,పట్టణ నాయకులు,కార్యకర్తలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.క్షేత్రస్థాయిలో శ్రమించిన వారిని గుర్తించడం ద్వారా పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంది.రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో నాలుగో స్థానం దక్కించుకోవడం ద్వారా పరకాల నియోజకవర్గం సంస్థాగతంగా తన సామర్థ్యాన్ని చాటుకుంది.ఈ ఫలితం నియోజకవర్గంలో చేపట్టిన ప్రణాళికాబద్ధమైన కార్యాచరణకు రాష్ట్రస్థాయిలో లభించిన గుర్తింపుగా నిలిచింది.

### ఎస్ఐఆర్‌లో పరకాల గుర్తింపు ఎమ్మెల్యే రేవూరి కార్యాచరణ దోహదం

రాష్ట్రవ్యాప్తంగా పరకాల నియోజకవర్గం నాలుగో స్థానాన్ని సాధించడం అభినందనీయం.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముందస్తు ప్రణాళికతో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం,క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం వల్లే ఈ ఫలితం సాధ్యమైంది.బీఎల్ఏలు,క్లస్టర్ ఇన్‌చార్జిలు,నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే మార్గనిర్దేశంలో బాధ్యతగా పనిచేసి నియోజకవర్గానికి రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకొచ్చారు.ఈ విజయం అందరి సమిష్టి కృషికి ఫలితం....



--ఎస్ఐఆర్ నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల రాజిరెడ్డి

## ఐఐటీ విద్యార్థికి కేటీఆర్ భరోసా..!

- ల్యాప్ టాప్ అందించి .
- కళాశాల ఫీజు సైతం చెల్లిస్తా అని హామీ
- కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థి అభినవ్, తల్లిదండ్రులు



సిరిసిల్ల, నేటిధాత్రి:

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు మరోసారి తన ఔదార్యం చాటుకున్నారు.గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా విద్యార్థులకు తన వంతుగా సహాయ, సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. సోమవారం ఐఐటీ లో వారణాసి లో సీటు సాధించిన సిరిసిల్ల కు చెందిన గడ దాస్ అభినవ్ తన తల్లిదండ్రులు లక్ష్మీనారాయణ,శ్రీలత లతో కలిసి హైదరాబాద్ లో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.నేత కుటుంబానికి చెందిన అభినవ్ ను ఐఐటి లో సీటు సాధించడంతో కేటీఆర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. విద్యార్థికి ల్యాప్టాప్ ను గిఫ్ట్ స్మైల్ కింద అందజేశారు. కళాశాల ఫీజు కూడా తాను చెల్లిస్తానని భరోసా ఇచ్చి, చక్కగా చదువుకొని , తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని , ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు విద్యార్థి అభినవ్, తల్లిదండ్రులు లక్ష్మీనారాయణ శ్రీలతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్ కు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

## డ్రగ్స్ రహిత భారత్ కోసం యువత ముందుకు రావాలి



యువజన సంఘాల ప్రతినిధి నవీన్ యాదవ్‌ను సన్మానించిన డీసీపీ రాజా మహేంద్ర నాయక్

జనగాం, నేటిధాత్రి:

మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని జనగాం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా మహేంద్ర నాయక్ పిలుపునిచ్చారు. క్రీస్తు జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన "డ్రగ్స్ ఫ్రీ ఇండియా" అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మాదకద్రవ్యాల వ్యసనం నేటి సమాజం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్‌గా మారిందన్నారు.

ఈ సందర్భంగా యువజన సంఘాల ప్రతినిధి నవీన్ యాదవ్ను డీసీపీ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్ యువత భవిష్యత్తును క్యాన్సర్‌లా నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో డ్రగ్స్ రహిత భారత నిర్మాణం కోసం నవీన్ యాదవ్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.

యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం, కళాశాలలు, బస్తీల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం,

సానుకూల ఆలోచనలతో ముందుకు సాగేలా ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఒక యువకుడు సంకల్పంతో ముందుకొస్తే సమాజంలో మార్పు తీసుకురావచ్చని నవీన్ యాదవ్ నిరూపించారని అన్నారు.

డ్రగ్స్ రహిత భారత సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, యువతను వ్యసనాలకు దూరంగా ఉంచి దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని డీసీపీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, నార్కోటిక్ లీగల్ టీం ఇన్‌స్పెక్టర్ రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్ రెడ్డి, వివిధ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను దేశద్రోహులుగా ముద్ర వేయడం సరికాదు

**బీజేపీకి విద్యార్థులే తగిన సమాధానం చెప్పారని డా. పెరుమాండ్ల రామకృష్ణ వ్యాఖ్య**



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులను దేశద్రోహులు, నేరస్తులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డా. పెరుమాండ్ల రామకృష్ణ విమర్శించారు.

న్యూఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్ లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారని తెలిపారు. జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేపట్టిన విద్యార్థులు ఎదుర్కొన్న పరిస్థితులు బాధాకరమని అన్నారు.

విద్యార్థులపై నమోదు చేసిన క్రిమినల్ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఆందోళనల సందర్భంగా మరణించిన విద్యార్థుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే

దేశవ్యాప్తంగా విద్యార్థుల హక్కులు, భద్రతకు చట్టబద్ధమైన రక్షణ కల్పించేలా లిలిస్టూడెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని కోరారు.

దేశంలోని విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని డా. పెరుమాండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. విద్యార్థులను దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థులే తగిన సమాధానం




చెప్పారని ఆయన పేర్కొన్నారు.

## గవర్నర్‌తో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ భేటీ



●రాష్ట్ర అభివృద్ధి, దళిత సంక్షేమం, ప్రజా సమస్యలపై చర్చ

●రాష్ట్ర ప్రజా సమస్యలపై గవర్నర్‌కు వినతి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఢిల్లీలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక సంక్షేమం, దళితుల అభ్యున్నతి, ప్రజా సమస్యలకు సంబంధించిన పలు అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు.

రాష్ట్ర ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందేలా చర్యలు కొనసాగాలని కోరినట్లు డాక్టర్ రామకృష్ణ తెలిపారు. ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలపై గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీ పూర్తిగా మర్యాదపూర్వకంగానే జరిగినట్లు ఆయన వెల్లడించారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలి


**దేవుడిని ప్రార్థిస్తున్నా: డా. పెరుమాండ్ల రామకృష్ణ**

హనుమకొండ, నేటిధాత్రి:

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండె సంబంధిత అస్వస్థతతో చికిత్స పొందుతున్న విషయం బాధ కలిగించిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

### అత్యవసర వైద్య సేవలు అభినందనీయం

గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైన సుదర్శన్ రెడ్డిని తొలుత హనుమకొండలోని రోహిణి ఆసుపత్రికి



తరలించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితిలో రోహిణి ఆసుపత్రి గుండె వైద్య నిపుణుడు డాక్టర్ మహ్మద్ పలుమార్లు సీపీఆర్ నిర్వహించి ఆయన ప్రాణాలను కాపాడేందుకు చేసిన కృషి ప్రశంసనీయమని కొనియాడారు.

### వైద్య బృందానికి కృతజ్ఞతలు

సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణాపాయ స్థితిలో వైద్య సేవలు అందించిన డాక్టర్ మహ్మద్‌తో పాటు వైద్య బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి అంకితభావం, సేవా నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.


### త్వరగా ప్రజల మధ్యకు రావాలి

పెద్ది సుదర్శన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు డా. పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ శ్రేణులందరూ వారికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## బ్రిటన్‌లో కూచిపూడి కీర్తిపతాక

●విదేశాల్లో ఉంటూ... భారతీయ సంస్కృతికి రాయబారిగా కూచిపూడి కళామణి దీపా విశ్వమోహన్

●నృత్యం, బోధన, పరిశోధనతో ప్రపంచవ్యాప్తంగా కూచిపూడికి విశిష్ట గుర్తింపు





శేరిలింగంపల్లి, నేటిధాత్రి:

వేల కిలోమీటర్ల దూరంలో విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను మరువకుండా వాటిని ప్రపంచానికి చాటిచెబుతూ కూచిపూడి నాట్యానికి అంతర్జాతీయ వేదికపై గుర్తింపు తీసుకొస్తున్నారు ప్రముఖ నృత్యకారిణి దీపా విశ్వమోహన్. కళను కేవలం ప్రదర్శనకే పరిమితం చేయకుండా భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఆమె చేస్తున్న కృషి విశేష ప్రశంసలు అందుకుంటోంది.

### విద్యతో పాటు కళకు అంకితం

కూచిపూడిలో మాస్టర్స్ డిగ్రీతో పాటు ఎంబీఏ పూర్తి చేసిన దీపా విశ్వమోహన్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో సెకండరీ స్కూల్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. అదే సమయంలో అభినయ ఫైన్ ఆర్ట్స్ సంస్థను స్థాపించి ఆర్టిస్టిక్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. లండన్‌లోని ఓరియెంటల్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ మరియు గ్రిఫిన్ కాలేజ్‌లో కూచిపూడి కన్సల్టెంట్‌గా సేవలందిస్తూ విదేశీయులకు భారతీయ శాస్త్రీయ నృత్యాన్ని పరిచయం చేస్తున్నారు.

### 850కు పైగా ప్రదర్శనలతో విశిష్ట గుర్తింపు

భారత్, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా దేశాల్లో కలిపి 850కు పైగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చిన దీపా విశ్వమోహన్, వేమ్పటి శైలిలోని కూచిపూడి సంప్రదాయాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తున్నారు. ఆమె ప్రదర్శనలు కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

### 250 మందికి పైగా విద్యార్థులకు శిక్షణ

యూకేలోని ఏల్స్‌బరీ, అమర్‌షామ్, మిల్టన్ కీన్స్ కేంద్రాలతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా శిక్షణ అందిస్తున్నారు. భారత్, యూకే, అమెరికాలకు చెందిన 250 మందికి పైగా విద్యార్థులకు కూచిపూడి బోధించారు. ఆమె శిష్యుల్లో పలువురు గ్రేడెడ్ పరీక్షలు, అరంగేట్రాలను విజయవంతంగా పూర్తి చేసి ప్రతిభ చాటుతున్నారు.

### తల్లికి తగ్గ తనయుడు

దీపా విశ్వమోహన్ మార్గదర్శకత్వంలో ఆమె కుమారుడు వైష్ణవ్ దాచవరం ఇటీవల విజయవంతంగా రంగప్రవేశం పూర్తి చేయడం విశేషం. గురువుగా మాత్రమే కాకుండా తల్లిగా కూడా భారతీయ సంస్కృతిని తదుపరి తరాలకు అందించాలనే ఆమె సంకల్పానికి ఇది నిదర్శనంగా నిలిచింది.

### అభినయంలో ప్రత్యేక ముద్ర

భావ వ్యక్తీకరణ, సంప్రదాయ బోధనా విధానం, వినూత్న నృత్య రూపకల్పనలో దీపా విశ్వమోహన్ ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రదర్శనలు, శిక్షణ, పరిశోధన, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా భారతీయ సంస్కృతి, కళా వారసత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.

### భారతీయ సంస్కృతికి నిజమైన రాయబారి

విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ మాతృభూమి కళా సంపదను మరువకుండా, కూచిపూడి నృత్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తూ భావితరాలకు అందిస్తున్న దీపా విశ్వమోహన్ భారతీయ సంస్కృతికి నిజమైన రాయబారిగా నిలుస్తున్నారు. ఆమె సేవలు కూచిపూడి నాట్యకళకు ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు తీసుకొస్తున్నాయి.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999